



# విజయభాను






విశాఖపట్నం, శనివారం 17-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 58 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## గాంధీ వారసత్వాన్ని

# గద్దెదింపాలి

### గాంధీయేతర కుటుంబానికి కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వండి

ఛత్తీస్‌గఢ్: గాంధీ కుటుంబం నుంచి కాకుండా మరొకరిని కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రకటించాలని ఆ పార్టీ నేతలకు ప్రధాని మోడీ సవాల్ విసిరారు. ఛత్తీస్‌గఢ్ రెండో దశ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన అంబికాపూర్‌లో ప్రసంగించారు. ప్రధాని నెహ్రూ వల్లనే ఓ ఛాయ్‌వాలా దేశానికి ప్రధాని కాగలిగారని కాంగ్రెస్ నేతలు చేసిన కామెంట్స్‌పై ఆయన స్పందించారు. తొలిదశ ఎన్నికలలో బస్తర్‌లో పెద్ద ఎత్తున ప్రజలు ఓటింగ్‌లో పాల్గొని మావోయిస్టులకు సరైన సమాధానం ఇచ్చారని ప్రధాని కొనియాడారు. ఛాయ్‌వాలా దేశానికి ప్రధాని అయ్యారన్న నిజాన్ని జీర్ణించుకోలేకున్నారు ప్రధాని నరేంద్ర మోడీ ఛత్తీస్‌గఢ్ రెండో దశ ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబికాపూర్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పై మోడీ విమర్శలు గుప్పించారు. ఒక ఛాయ్‌వాలా దేశానికి ప్రధాని అయ్యాడన్న నిజాన్ని కాంగ్రెస్ వారు ఇంకా జీర్ణించుకోలేకున్నారని ధ్వజమెత్తారు. గాంధీ కుటుంబానికి చెందిన నాలుగు తరాల వారు దేశానికి ఏమి చేశారని ప్రశ్నించారు. ప్రధానిగా తనను



ఎన్నుకుంది దేశ ప్రజలని, అదేదో నెహ్రూ వల్లే తను ప్రధాని అయ్యానని కాంగ్రెస్ నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నెహ్రూ ప్రవేశ పెట్టిన ప్రజాస్వామ్య విలువల వల్లే ఛాయ్ వాలా కూడా ప్రధాని కాగలిగారని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అన్నారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తుంది కాబట్టే ఒక ఛాయ్‌వాలా కూడా ప్రధాని కాగలిగారని వ్యాఖ్యానించారు. గాంధీ కుటుంబం కాకుండా మరో వ్యక్తిని కాంగ్రెస్ అధ్యక్షుడిని చేయండి పండిట్ నెహ్రూ వల్లే ఒక ఛాయ్‌వాలా దేశానికి ప్రధాని అయ్యారని కాంగ్రెస్ వారు చెబుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని నిజంగా గౌరవిస్తే గాంధీ కుటుంబం కాకుండా బయటి వ్యక్తికి కాంగ్రెస్ పదవి అప్పగించాలని అప్పుడే కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి విలువ ఇస్తుందని నేను నమ్ముతాను అని మోడీ రివర్స్ కౌంటర్ ఇచ్చారు. గాంధీ కుటుంబం నుంచి కాకుండా బయటి వ్యక్తి కాంగ్రెస్ ఛీఫ్ కాగలిగితే కాంగ్రెస్ అన్నట్లు నెహ్రూ గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థను తీసుకొచ్చారని ఒప్పుకుంటానని మోడీ అన్నారు. కాంగ్రెస్ ఛీఫ్‌గా 90వ దశకంలో సీతారాం కేసరి అయ్యారు. ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పూర్తిగా ఐదేళ్లు కొనసాగలేకపోయారు. సెప్టెంబర్ 1996 నుంచి మార్చి 1998 వరకు ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగారు.

# సీబీఐపై నీలినీడలు

- కేంద్రానికి భయపడి ఈ నిర్ణయం తీసుకోలేదు
- సీబీఐని కేంద్రం పాముగా వాడుకుంటోంది
- ఏపీ హోంమంత్రి చినరాజప్ప



అమరావతి: వివాదాలతో సీబీఐ ప్రతిష్ట మసకబారినందుకే అనుమతుల్ని వెనక్కి తీసుకున్నామని ఏపీ హోంమంత్రి చినరాజప్ప చెప్పారు. నిపుణులు, మేథావుల సూచన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కేంద్రానికి భయపడి ఈ నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చూశారు. ఈ సందర్భంగా చినరాజప్ప మాట్లాడుతూ సీబీఐ మంచి వ్యవస్థ అని, అయితే ఏపీలో ప్రజలు, మేధావులు, న్యాయవ్యాదులు అందరూ చర్చించి ఒక నిర్ణయానికి రావడం జరిగిందని, సీబీఐ కొంచెం మసకబారిందని దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటే మంచిదని భావించి జనరల్ కన్సాల్ట్ ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. 1946లోనే చట్టంలో సెక్షన్ 6 తరువాయి 2లో..

# చంద్రబాబు నిర్ణయం సరైందే



కోల్‌కతా: కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ)కు రాష్ట్రంలో దాడులు, దర్యాప్తు చేసే అధికారాన్ని నిరాకరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న సంచలన నిర్ణయానికి పశ్చిమ్ బంగ ముఖ్య మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ మద్దతు ప్రకటించారు. చంద్రబాబు మంచి నిర్ణయం తీసుకున్నారని, సీబీఐని రాష్ట్రంలోకి అడుగుపెట్టనివ్వకుండా ఆయన తీసుకున్న నిర్ణయం సరైందేనని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సీబీఐ ప్రవేశానికి వెసులుబాటు కల్పించే సమ్మతి ఉత్తర్వును గురువారం ఉపసంహరించుకుంది.

తరువాయి 2లో..

# గజ బీభత్సం

**భారీగా ప్రాణ, ఆస్తినష్టం**

**20కి చేరిన మృతుల సంఖ్య**

**రూ. 10లక్షల నష్టపరిహారం ప్రకటించిన తమిళనాడు సీఎం**



చెన్నై: తమిళనాడులో గజ తుపాను బీభత్సం సృష్టిస్తోంది. శుక్రవారం తెల్లవారుజామున నాగపట్నం-వేదారణ్యం మధ్య ఇది తీరం దాటిన సమయంలో బలమైన ఈదురుగాలులు వీచాయి. దీంతో వందల సంఖ్యలో చెట్లు నేలకూలాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తుపాను కారణంగా కురిసిన వర్షాలకు ఇప్పటివరకూ 20 మంది మృతిచెందారు. ఒక్క తంజావూరులోనే 10 మంది ప్రాణాలు కోల్పోయారు. తిరువారూర్‌లో నలుగురు, పుడుక్కొట్టాయ్‌లో ముగ్గురు, తిరుచిలో ఇద్దరు, నాగపట్నంలో ఒకరు మృతిచెందారు. మరికొందరు గాయపడ్డారు. తుపాను ప్రభావంతో ఇప్పటివరకు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న దాదాపు 82వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ అధికారులు తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజల కోసం తరువాయి 2లో..

## ఈ జీవో

# టిష్యూ పేపర్‌తో సమానం

### మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్



రాజమండ్రి: ఆంధ్రప్రదేశ్ పరిధిలో సీబీఐ ఎలాంటి దాడులు చేయాలన్నా ప్రభుత్వ అనుమతి కచ్చితంగా తీసుకోవాలంటూ జారీ చేసిన జీవోపై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ స్పందించారు. రాజమండ్రిలో శుక్రవారం ఉండవల్లి విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న సంస్థల్లో జరిగే చట్టవిరుద్ధమైన కార్యక్రమాలపై నేరుగా సీబీఐ దాడులు చేయవచ్చునని అన్నారు. దానికి ఎవరి అనుమతి అవసరం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, దాని ఆధీనంలో ఉన్న అంశాలపై విచారణ కావాలంటే కోరవచ్చునని వ్యాక్యానించారు.

చంద్రబాబు తన 15 ఏళ్ల పాలనలో ఎప్పుడూ కూడా సీబీఐ ఎంక్వైరీ కోరలేదని గుర్తు చేశారు. ఏ విషయంపైనైనా కోర్టు ఆదిశిస్తే సీబీఐ ఎంక్వైరీ చేయవచ్చునని తెలిపారు. ప్రభుత్వం సీబీఐని రావడానికి వీల్లేదని చెబితే చెల్లదన్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో కల్యాణ్ సింగ్ సర్కార్, పప్పూ యాదవ్ కేసుల్లో ఇదే జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం జారీ చేసిన ఈ జీవో టిష్యూ పేపర్‌తో సమానమని పేర్కొన్నారు. జీవో ఇవ్వడమే హాస్యాస్పదమని సీనియర్ న్యాయవాదులు చెబుతుంటే ఎందుకు చంద్రబాబు ఐటీ రైడ్లను, సీబీని వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు.

బాబు ఏపీ పరువు తీస్తున్నారని వాపోయారు. నిష్ప్రయోజనమైన జీవో విడుదల తరువాయి 2లో..

# ఆ నిర్ణయం సరి కాదు...



విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో సిబిఐ విచారణలకు 'నో' చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ తప్పుబట్టారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎపి ప్రభుత్వం నిర్ణయంపై తన స్పందన తెలిపారు.

సీబీఐకి అనుమతి ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాను తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేసుకునే అధికారం ఆ ప్రభుత్వానికి ఉంటుందని... తరువాయి 2లో..











# అగ్రిగోల్డ్ కేసు విచారణలో మరో కీలక మలుపు

### హాయ్‌ల్యాండ్ ఆస్తి మాదికాదు .. హాయ్‌ల్యాండ్ ఎండీ వెంకటేశ్వరరావు

హైదరాబాద్: అగ్రిగోల్డ్ కేసు విచారణ మరో కీలక మలుపు తిరిగింది. కేసు విచారణ సందర్భంగా హాయ్‌ల్యాండ్ ఆస్తి తమది కాదని అగ్రిగోల్డ్ సంస్థ హైకోర్టుకు తెలిపింది. అగ్రిగోల్డ్‌కు, తమకు సంబంధం లేదని హాయ్‌ల్యాండ్ కోర్టుకు వెల్లడించింది. దీంతో విచారణలో ఇన్నాళ్లు ఈ విషయం ఎందుకు చెప్పలేదని అగ్రిగోల్డ్ సంస్థపై ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. హాయ్‌ల్యాండ్ తమది కాదని అఫిడవిట్ దాఖలు చేయాలని అగ్రిగోల్డ్‌ను ఆదేశించింది. అదే సమయంలో హాయ్‌ల్యాండ్ ఎండీ వెంకటేశ్వరరావుపై విచారణ జరపాలని సీఐడీని ఆదేశించింది. అగ్రిగోల్డ్ వ్యవహారంలో సీఐడీ చేపడుతున్న విచారణపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తును తాము పర్యవేక్షిస్తామని హైకోర్టు వ్యాఖ్యానించింది. అగ్రిగోల్డ్ ఆస్తుల వివరాలను జిల్లాల వారీగా సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# వృద్ధులకు అవసరమైన సేవలను 'వృద్ధమిత్ర' అందించాలి: ఎస్పీ జి.పాలరాజు



విజయనగరం ట్రాఫిక్ హెచ్‌సి ఎస్. నాగ ఆదిత్య, జామి కానిస్టేబులు పి.ఎ. కృష్ణ, డిటిసి హెచ్‌సి బి. బంగారు నాయుడులను జిల్లా ఎస్పీ జి. పాలరాజు అభినందించి, వారికి ప్రశంసా పత్రాలను, ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో వృద్ధమిత్ర నోడల్ అధికారి టి. త్రినాధ్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు వై.వి. శేషు, జి. రామకృష్ణ, ఆర్ఐ శ్రీహరిరావు మరియు ఇతన పోలీసు అధికారులు, సిబ్బంది, వృద్ధమిత్ర సమన్వయకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం : జిల్లాలో పోలీసుశాఖ ద్వారా వృద్ధులకు సేవలందించేందుకు ఏర్పాటు చేయబడిన "వృద్ధమిత్ర" సమన్వయకర్తలతో జిల్లా ఎస్పీ జి. పాలరాజు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి. పాలరాజు మాట్లాడుతూ వృద్ధులను నిర్లక్ష్యంగా చూసే ధోరణి, సంస్కృతిని ఈ సమాజం నుండి రూపుమాపేందుకు వృద్ధమిత్ర సమన్వయకర్తలు మరింత సమర్ధవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. వృద్ధులు తమ జీవితంలో ఎంతో అనుభవాన్ని గడించి ఉంటారని, వారి అనుభవాలను మనం పాఠాలుగా తెలుసుకోగలిగితే ఎటువంటి సమస్యనైనా సునాయాసంగా అధిగమించవచ్చునన్నారు. విధి నిర్వహణలో ఏ పోలీసు అధికారైనా ఏదైనా ప్రాంతానికి వెళ్ళినపుడు ఎవ్వరైనా వృద్ధులుఎదురైతే వారితో కొంత సమయం మాట్లాడాలన్నారు. ఇలా చేయడం వలన వారు నిర్లక్ష్యంకు గురవుతున్నామన్న భావననుండి దూరమవుతారన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే వృద్ధుల ఫిర్యాదులపై తక్షణం స్పందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా వృద్ధమిత్ర సమన్వయకర్తలను ఆయన ఆదేశించారు. ఏ సమస్యపైనైనా వృద్ధులు పోలీసు స్టేషనును ఆశ్రయించినట్లయితే వెంటనే వారిని స్టేషను హౌస్ ఆఫీసరు వద్ద హాజరుపర్చాలని, వారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చెయ్యాలన్నారు. వృద్ధమిత్ర సమన్వయకర్తలుగా పనిచేస్తూ, వృద్ధులకు విశేషంగా సేవలందిస్తున్న ఎస్.కోట ఎఎస్ఐ సిహెచ్. నాగేశ్వరరావు, విజయనగరం 1వ పట్టణ కానిస్టేబులు జి. గౌరీ శంకరరావు,

# యువతే దేశ భవిష్యత్తు

## మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ



విజయనగరం : యువతే దేశ భవిష్యత్తు అని మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. యువజన సర్వీసుల శాఖ, సెట్విజ్ ఆధ్వర్యంలో యువజన సమాఖ్యతా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం స్థానిక పోలీసు శిక్షణా కళాశాల ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో ఏదేశంలో లేనివిధంగా మన దేశంలో మొత్తం జనాభాలో 60 శాతం యువతే ఉందన్నారు. విద్య, నైపుణ్యం కలిగిన యువత చేతిలోనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరుద్యోగులైన యువతకు ఆర్ధిక, నైపుణ్య చేయూతనిచ్చేందుకే యువనేస్తం కార్యక్రమం రూపొందించారని పేర్కొన్నారు. ఈపథకం ముఖ్య ఉద్దేశ్యం ఉపాది శిక్షణ, స్వయం ఉపాది కల్పన అన్నారు. ఆర్ధిక లోటుతో ఉన్న రాష్ట్రమైనప్పటికీ ఇచ్చిన హామీకి కట్టుబడి అర్హులైన 10 లక్షలకు పైగా నిరుద్యోగ యువతకు ఈ పథకం అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజల్లో చైతన్యం నింపాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. అన్నిరంగాల్లో యువత రాణించాలన్నారు. యువత భవిష్యత్తు కోసం ఇప్పటి నుండే ప్రణాళికను రూపొందించుకుని దాని సాధనకు కృషి చేయాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజానికి మంచి చేయడమే ధ్యేయంగా యువత సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు కళాశాల ప్రిన్సిపల్ మెహర్‌బాబా, సెట్విజ్ సిఇఓ నాగేశ్వరరావు, టూరిజం ఆఫీసర్ లక్ష్మీనారాయణ, ఎంఆర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్రీకాంత్, పిఓ ఉమా, ఆంధ్రాయూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం అధిపతి ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్ నగదు రికవరీ

## విజయనగరం సిసిఎస్ డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి

విజయగనరం : ఇటీవల విజయగనరం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోలో వెళ్తున్న ప్రయాణీకుల బ్యాగులో నగదు రూ.88,000 లు దొంగతనానికి పాల్పడిన ముద్దాయిలు గొర్లి మౌనిక కులం యర్రగొల్ల, పిట్టాడ గ్రామం, మెంటాడ మండలం,గొర్లె కౌసల్య కులంయర్రగొల్ల, పిట్టాడ గ్రామం, మెంటాడ మండలం శుక్రవారం మధ్యాహ్నం విజయనగరం పట్టణం కోట జంక్షన్‌లో తిరుగుతున్నట్లు సమాచారము రాగా, విజయనగరం సిసిఎస్ డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి, ఇతర సిబ్బంది, విజయగనం 2వ పట్టణ సి.ఐ బి.వి.జె.రాజు వారి సిబ్బంది సంయుక్తంగా కలసి ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి దొంగిలించిన నగదు రూ.88,000/-లును స్వాధీనపర్చుకున్నారు. ఈ కేసులో ముద్దాయిలను అరెస్టు చేయుటంలో కీలకపాత్ర వహించిన సిసిఎస్ సిఐ ఎం.కృష్ణమూర్తి, విజయనగరం 2వ పట్టణ సి.ఐ బి.వి.జె.రాజు, సిసిఎస్ ఎస్సైలు ఐ.రాజారావు, ఎస్.ఎస్. నాయుడు, హెడ్ కానిస్టేబులు ఎన్.సత్యన్నారాయణ, కానిస్టేబుల్ళు ఎం.భానోజీరావు, బి.కాశిరాజు, సిహెచ్‌వి పైడిరాజు, ఉమెన్ కానిస్టేబుల్ కె.లక్ష్మిలను సిసిఎస్ డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి అభినందించారు.

# అక్రమంగా మోటార్లు వినియోగిస్తే కఠిన చర్యలు

## మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్

విజయనగరం : కొళాయిలకు మోటార్లు ఏర్పాటుచేసి నీటిచౌర్యానికి పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక బొత్సపేట, బాలాజీ నగర్ ప్రాంతాల్లో కొళాయిలకు ఏర్పాటు చేసిన ఆరు మోటార్లును మున్సిపల్ కమిషనర్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొళాయిలకు మోటార్లు ఏర్పాటుచేస్తే ఆయా ఇళ్లను వాణిజ్య పరిధిలోకి తీసుకువచ్చి పన్నులను అధికంగా వసూళ్లు చేస్తామని హెచ్చరించారు. అలాగే పురపాలక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పట్టణంలో లీక్‌లను నివారించి ప్రజలందరికీ త్రాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొళాయిలకు మోటార్లును ఏర్పాటు చేయడం వలన కొన్ని ప్రాంతాల్లో ప్రజలకు చాలా తక్కువగా నీరు అందుతోందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా మోటార్లును తొలగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

### పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు - ఐవిపి రాజు

విజయనగరం: పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు అని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, విజయనగరం రూరల్ వాసవీక్లబ్ సంయుక్తంగా గురజాడ స్మారక కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన జాతీయ పత్రికా దినోత్సవంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలనం గావించి మాట్లాడుతూ పాత్రికేయ వ్యవస్థ పవిత్రమైనదని, సమాజాన్ని జాగృతం చేస్తుందని అన్నారు. మాజీ పార్లమెంటు సభ్యులు డివిజి శంకరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాత్రికేయ వ్యవస్థ చుక్కాని వంటిందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు యడ్ల ఆదిరాజు మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో పత్రికలు అంతర్భాగమైపోయాయని, పత్రికలు లేని సమాజాన్ని ఊహించలేమని అన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ పత్రికల్లో అన్ని వయస్సుల వారికి సంబంధించిన అంశాలు ఉన్నందు వలన ప్రతి ఒక్కరి జీవితంలో పత్రికలుకు విడదీయలేని సంబంధం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పాత్రికేయులు శ్రీకాకుళంకు చెందిన నల్లి ధర్మారావుకు, విశాఖపట్నంకు చెందిన ఎస్ ఎస్ శివశంకర్‌కు జాతీయ పత్రికా దినోత్సవ పురస్కారాలను ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం పట్టణశాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, ఐవిపి రాజులు ప్రదానం గావించారు. సమాజంలో పత్రికల పాత్ర అనే అంశంపై ఏర్పాటు చేసిన వ్యాసరచన, వక్త ృత్వ పోటీలలో విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి పాల్గొన్నారు.

# చిన్న పత్రికల చింతలు తీరుస్తాం

## జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జె.వెంకటరమణారెడ్డి




విజయనగరం: పత్రికలు ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సంధర్భంగా ఎపియుడబ్ల్యుజె ఆధ్వ ర్యంలో స్థానిక జిల్లాపరిషత్ అతిధి గృహంలో శుక్రవారం ఉదయం జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న పత్రికలను నడపడం ఎంతో కష్టతరమని, అయినప్పటికీ వ్యయ,ప్రయాసలకు ఓర్చి జిల్లాలోని 37 చిన్నపత్రికలు నిర్వహించడం పట్ల ఆయా ఎడిటర్లకు అభినందించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చిన్న పత్రికలకు భూసేకరణకు సంబంధించి యాడ్స్ ఇవ్వడంలో నిబంధనలు అడ్డుగా ఉన్నప్పటికీ ఇతర ప్రకటనలకు ఇవ్వడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిధి జిల్లా ఎస్పీ జి.పాలరాజు మాట్లాడుతూ సాంకేతిక విప్లవం అభివృద్ధి చెందుతున్న తరుణంలో కూడా ప్రింట్ మీడియా నిలదొక్కుకోవడం విశేషమన్నారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు 24గంటలపాటు పనిచేస్తూ ఎప్పటికప్పుడు పోటీతత్వంతో వార్తలు అందిస్తుండటం అభినందనీయమన్నారు. మేధో విప్లవానికి పత్రికలే కీలకం కావాలన్నారు. ఎపియుడబ్ల్యుజె యూనియన్ తరపున జిల్లాలోని 37మంది ఎడిటర్లను సన్మానించారు. పోలీసుశాఖ తరపున ఒక్కో సన్మాన గ్రహీతకు 1,116(ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు) నగదు బహుమతిగా ప్రకటించారు. డిపిఆర్ఓ గోవిందరాజులు మాట్లాడుతూ జర్నలిస్టులు హౌసింగ్ స్కీంకు సంబంధించి తమ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటుచేసి ధరఖాస్తులను అప్‌లోడ్ చేయిస్తామని హామీ ఇచ్చారు. మహాత్మాగాంధీ 150వ జయం త్యోత్సవాలు సంధర్భంగా గాంధీ పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పిఎస్ఎస్‌వి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు వి.మహాపాత్రో, జిల్లా కార్య దర్శి ఎం.హరీష్‌కుమార్, విఎస్ఎణ్. కుమార్, టి.రాధాకృష్ణ,ఎం.వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ వ్యయాలు, ఆర్థిక వనరులపై నివేదిక రూపొందిస్తాం

## -రాష్ట్ర నాలుగవ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ జి.నాంచారయ్య

విశాఖపట్నం : పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఆదాయ వ్యయాలు, ఆర్థిక వనరుల స్థితిగతులను పరిశీలించి నివేదిక రూపొందించనున్నట్లు రాష్ట్ర నాలుగవ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ జి.నాంచారయ్య పేర్కొన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో విశాఖపట్నం జిల్లాకు చెందిన జివియంసి, నర్సీపట్నం, యలమంచిలి పట్టణ స్థానిక సంస్థలపై శుక్రవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా నాలుగవ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలను సందర్శించి వాటి బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై నివేదిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి అభిప్రాయాలను తెలుసకోడానికి కమిషన్, కమిషన్ సభ్యులు పర్యటిస్తున్నట్లు వివరించారు. 2019 అక్టోబరు నాటికి నివేదిక సమర్పించవలసి ఉందని వెల్లడించారు. అదేవిధంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్‌కు నివేదిక అంద జేయడం ద్వారా యా సంస్థలకు నిధులు మంజూరుకు దోహదం చేస్తుందని అభిప్రాయ పడ్డారు. నాలుగవ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు తుమాల భాస్కరరావు, ప్రొఫెసర్ వి.జయసింహులు నాయుడు, ప్రొఫెసర్ బి.నాగరాజు, మెంబర్ సెక్రటరీ ఐ.సత్యనారాయణ తదితరులు వివిధ అంశాలపై వివరాలను అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి మాట్లాడుతూ జివియంసి కి చెందిన ఆదాయ వ్యయాలు, అప్పులు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా నాన్‌ప్లాన్ గ్రాంట్, 010 పద్దు అమలు కావడం లేదని పేర్కొన్నారు. ప్రొఫెసనల్ ట్యాక్స్ వసూలు, జివియంసిలో పరిపాలన స్ట్రక్చర్ గురించి వివరించారు. ఎన్నికలు జరగనందున 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాలేదని పేర్కొన్నారు. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విజయ్ మనోహర్ 2016-17, 2017-18 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఆదాయ, వ్యయవివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మున్సిపల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు యస్.యస్ వర్మ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీలో పనిచేస్తున్నాయని, వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోడానికి పరిశీలించాల్సిందిగా కోరారు. సమావేశంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, పి.డి యుసిడి డి.శ్రీనివాసన్, ఏడిహెచ్ యం.దామోదర్, నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ యం.సురేంద్ర, యలమంచిలి కమిషనర్ రాజు, యస్.ఇలు, హెచ్.ఓ.డిలు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# సీబీఐపై నీలినీడలు

ప్రకారం ఇచ్చామని, అప్పుడు కొన్ని రాష్ట్రాలు ఇవ్వలేదని ఆయన తెలిపారు. దాన్ని మార్చి ఇప్పుడు 176 జీవోను తీసుకువచ్చామని చినరాజప్ప చెప్పారు. సీబీఐని కేంద్రం రాజకీయ పావుగా వాడుకుంటోందని, దానిపై ప్రజల్లో నమ్మకం తగ్గిపోయిందని ఆయన అన్నారు.

సీబీఐ ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని, దాని వెనుక రాజకీయ ప్రేరేపితమున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఇప్పటి వరకు సీబీఐ ఎవరిపైనైనా దాడులు చేసే అవకాశం ఉందో... ఇకపై అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి చేసింది. గతంలో ఇచ్చిన కన్సర్న్‌ను వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది.

## చంద్రబాబు నిర్ణయం సరైందే

అంతర్గత విభేదాలతో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ప్రతిష్ఠ మసకబారిందని, రాష్ట్రంలో ఆ సంస్థ ప్రమేయం అవసరం లేదని భావించిన చంద్రబాబు ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

## ఈ జీవో టిష్యూ పేపర్‌తో సమానం

చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి మైనస్సేనన్నారు. పోలవరంపైనే కేంద్రం ఇప్పటివరకూ సీబీఐ విచారణకు ఆదేశించలేదని తెలిపారు. మీ పార్టీ నేతలపై ఐటీ దాడులు జరిగితే అది కేంద్రం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఐటీ రైడ్లు చేయడం ద్వారా తనను బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నారని ఓ సీఎం చెప్పడం దారుణమన్నారు. రాష్ట్రం పరువు తీసే చర్య ఇది..ఇప్పటికైనా పునరాలోచించి నిర్ణయాన్ని మార్చుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు.

## గజ బీభత్సం

471 సహాయక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గజ తుపాను అటు పుదుచ్చేరిని సైతం అతలాకుతలాం చేస్తోంది. అక్కడ బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

*రూ. 10లక్షల నష్టపరిహారం..*

తుపాను బీభత్సంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి స్పందించారు. మృతుల కుటుంబాలకు రూ. 10లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర మంత్రులు పర్యటిస్తున్నారని, ప్రజలకు సహాయక చర్యలు ముమ్మరం చేశామని తెలిపారు. తుపానుపై అంచనా వేస్తున్నట్లు చెప్పారు.

*గజ ప్రభావంతో ఏపీలో పలుచోట్ల వర్షం*

గజ తుపాను ప్రభావం ఏపీ రాష్ట్రంలోనూ అక్కడక్కడ కనిపిస్తోంది. రాయలసీమ సహా తీరప్రాంత జిల్లాల్లో పలుచోట్ల వానలు కురుస్తున్నాయి. తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం పరిధిలో చిరుజల్లుల నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. వేటకు వెళ్లరాదని ప్రభుత్వం ఆదేశించడంతో మత్స్యకారులు పడవలను ఒడ్డునే నిలిపివేశారు. కడప సహా రాజంపేటల్లో వర్షానికి రహదారిపై నీరు చేరడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కడప ప్రధాన తపాలా కార్యాలయం వద్ద కాల్వ పొంగి కార్యాలయంలోకి మురుగునీరు ప్రవేశించింది. ప్రకాశం జిల్లా ఒంగోలులో ఓ మోస్తరు వర్షం కురిసింది. చీరాలలో అదేపరిస్థితి నెలకొనడంతో మత్స్యకారులు ఇళ్లకే పరిమితమయ్యారు.

## ఆ నిర్ణయం సరి కాదు...

అయితే అలా ఎందుకు రద్దు చేశారో సహేతుకమైన కారణం చెప్పగలగాలని లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. అంతేకాదు కేవలం ఒక సంస్థపై ఆరోపణలు వచ్చినంత మాత్రాన ఆ సంస్థనే దర్యాప్తు చేయవద్దని అనడం కరెక్ట్ కాదని హితవు పలికారు. ఒక సంస్థపై ఆరోపణలు వస్తే ఆ సంస్థనే దర్యాప్తు చేయవద్దనడం సరికాదని హితవుపలికారు. అంతేకాదు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ఎందుకు తప్పో ఉదాహరణలతో సహా వివరించారు. డాక్టర్ బాగా లేడని హాస్పిటల్ మూసేస్తామా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల అవినీతికి పాల్పడే ఉద్యోగులు... కేంద్ర సంస్థల్లో పనిచేసే వారు మరింత రెచ్చిపోతారని లక్ష్మీనారాయణ విశ్లేషించారు.

# శబరిమల పరిసరాల్లో కట్టుదిట్టమైన భద్రత



కేరళ : శబరిమల అయ్యప్ప ఆలయ ద్వారాలు నేడు తెరుచుకోనున్నాయి. రెండు నెలలపాటు మండల పూజలు సాగనున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు, ఇటీవల ఆలయం తెరిచినప్పుడు చోటుచేసుకున్న సంఘటనల నేపథ్యంలో ఆలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. శబరిమల ఆలయ పరిసరాల్లో గురువారం అర్ధరాత్రి నుంచే 144 సెక్షన్‌ను పోలీసులు విధించారు. మహిళా పోలీసులు సహా 15 వేల మంది సిబ్బందిని మోహరించారు. సుప్రీం తీర్పు అనంతరం మూడోసారి ఆలయద్వారాలు తెరుచుకోనున్నాయి.

సుప్రీంకోర్టు తీర్పును అమలుచేయనున్నట్లు ఇప్పటికే కేరళ ప్రభుత్వం ప్రకటించింది. ఇదే అంశంపై నిన్న అఖిలపక్ష సమావేశాన్ని ముఖ్యమంత్రి పనరయి విజయన్ ఏర్పాటు చేయగా.. పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ.. తీర్పునకు వ్యతిరేకంగా వ్యవహరించబోమని విజయన్ స్పష్టం చేశారు.

ఏపీ అయ్యప్ప భక్తుల అవస్థలు


అయ్యప్పస్వామి దర్శనం కోసం ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లిన భక్తులు కేరళలోని నీలక్కల్ వద్ద అవస్థలు పడుతున్నారు. సన్నిధానానికి వెళ్లే దారిలో 144 సెక్షన్ విధించడంతో బస్సులను నిలిపివేశారు. ఏపీ నుంచి 40 బస్సుల్లో వెళ్లిన భక్తులు పడిగాపులు కాస్తున్నారు. తమను అనుమతించమంటూ పోలీసులు చెబుతున్నారని.. అంతవరకూ మా పరిస్థితి ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవని.. తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు.

# అవినీతిని ప్రోత్సహించేందుకే సీబీఐపై నిషేధం

న్యూఢిల్లీ: ప్రైవేటు కంపెనీలపై ఐటీ దాడులు జరిగితే.. ఆయన మీద జరిగినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారం చేస్తున్నారని బీజేపీ ఎంపీ జీవీఎల్ విమర్శించారు. వారం రోజులుగా చంద్రబాబు, ఏపీ ప్రభుత్వం ఏ విధంగా బెంబేలెత్తుతున్నారో చూస్తున్నామన్నారు. శుక్రవారం ఇక్కడ మీడియాతో మాట్లాడిన జీవీఎల్.. మూడు నెలల కిందట సీబీఐకి ఇచ్చిన అనుమతి ఇప్పుడు ఉపసంహరించుకోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. అక్రమ సంపాదన ఆర్జించే వారికి కొమ్ముకాయడానికి, అవినీతిని ప్రోత్సహించేందుకే ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. ఒక అవినీతి కూటమి కోసం రెండు సార్లు ఢిల్లీ వచ్చి వెళ్లారని విమర్శించారు. అవినీతి చేయడం ఎలా? అవినీతి బయట పడకుండా ఉండటం ఎలా అనే విజన్ డ్యాంకుమెంట్‌ను చంద్రబాబు రాసుకోవాలన్నారు. సీబీఐలోని కలహాలను ఆసరాగా చేసుకొని ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. అప్రజాస్వామిక నిర్ణయాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. మోదీ ప్రభుత్వం పూర్తి పారదర్శక పాలన అందించాలన్నారు.

# కొడగు బాధితులకు రూ.కోటి విరాళం



బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: కొడగు వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి పరిహార నిధికి బీఈఎంఎల్ రూ.కోటి విరాళం అంద జేసింది.

ముఖ్య మంత్రి కుమారస్వామిని ఆ కంపెనీ సీఎండీ దీపక్‌కుమార్ హోత కలిసి ఆ మొత్తానికి చెక్కును అంద జేశారు.

జలవనరుల శాఖ మంత్రి డీకే శివ కుమార్ తదితరులు ఉన్నారు. సామాజిక కార్య క్రమాల్లో తాము ఎప్పుడూ ముందుం టామని సీఎండీ తెలిపారు.

# రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి టీడీపీ కృషి



విశాఖపట్నం: రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధిగా కృషి చేసేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని విశాఖ జిల్లా టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం జివిఎంసి 57వ వార్డులో పర్యటిస్తూ ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడే ఉంటుందని అన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వ అధినేత నారా చంద్రబాబు నాయుడును తప్పక గెలిపించగలరని ప్రజలను కోరారు.

ఈ సందర్భంగా 57వ వార్డు కొండయ్యవలస గ్రామవాసి బలే జేసురత్నం ఇటీవల మరణించిన వ్యక్తి భార్య అరుణ కుమారికి చంద్రన్న బీమా పథకం కింద రూ. 30,000-/లు బలిరెడ్డి సత్యనారాయణ అందజేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏ దేశంలోనూ లేని విధంగా పేదల అభ్యున్నతికి కృషి చేస్తోంది కనుక రానున్న ఎన్నికల్లో టిడిపిని గద్దెనెక్కించాలని కోరుతున్నానన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఆదరణ, ఇండ్లు, చంద్రన్న బీమా పథకం, పెండ్లి కానుక, నిరుద్యోగ భృతి తదితర సంక్షేమ పథకాల అమలు జరుగుతోందంటే అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వం అకుంఠిత దీక్షయే కారణమని చెప్పక తప్పదు. చంద్రన్న బీమా మిత్ర సంధ్య మాట్లాడుతూ సాధికారిక సర్వే నమోదు చేసుకున్న వారు ఎవరైనా మరణించినట్లైతే ఆ వ్యక్తి కుటుంబానికి రావలసిన పథకాలను దగ్గరుండి అందేటట్లు ప్రయత్నిస్తామన్నారు.

జన్మభూమి కమిటీ సభ్యులు బండారు చందు రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక టిడిపి ప్రతినిధులు వడ్డాది శ్రీనివాసరావు, తోకాడ రాము, బలిరెడ్డి నారాయణమ్మ, చంద్రన్న మిత్ర వనమాలి మృతుని కుటుంబ సభ్యులు శాంతి కుమార్, యేసురత్నం, జాన్ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ వ్యయాలు, ఆర్థిక వనరులపై స్థితిగతుల పరిశీలన

- పట్టణ స్థానిక సంస్థలు, గ్రామీణ స్థానిక సంస్థల సందర్శన
- స్థానిక సంస్థల బలోపేతానికి చర్యలు
- ఆదాయ - వ్యయాలు అంచనా
- స్థానిక సంస్థల సమస్యలు - అభిప్రాయ సేకరణ
- సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్‌కు నివేదిక సమర్పణ
- రాష్ట్ర నాలుగవ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ జి.నాంచారయ్య

విశాఖపట్నం: పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఆదాయ వ్యయాలు, ఆర్థిక వనరుల స్థితిగతులను పరిశీలించి నివేదిక రూపొందించనున్నట్లు రాష్ట్ర నాలుగవ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ జి.నాంచారయ్య పేర్కొన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో విశాఖపట్నం జిల్లాకు చెందిన జివియంసి, నర్సీపట్నం, యలమంచిలి పట్టణ స్థానిక సంస్థలపై శుక్రవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా నాలుగవ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ప్టణ, గ్రామీణ స్థానిక సంస్థలను సందర్శించి వాటి బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై నివేదిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థలు ఎదుర్కోంటున్న సమస్యలు వారి అభిప్రాయాలను తెలుసకోడానికి కమిషన్, కమిషన్ సభ్యులు పర్యటిస్తున్నట్లు వివరించారు. 2019 అక్టోబరు నాటికి నివేదిక సమర్పించవలసి ఉందని వెల్లడించారు. అదేవిధంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్‌కు నివేదిక అందజేయడం ద్వారా యా సంస్థలకు నిధులు మంజూరుకు దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. నాలుగవ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు తుమాల భాస్కరరావు, ప్రొఫెసర్ వి.జయసింహులు నాయుడు, ప్రొఫెసర్ బి.నాగరాజు, మెంబర్ సెక్రటరీ ఐ.సత్యనారాయణ తదితరులు వివిధ అంశాలపై వివరాలను అడిగి తెలుసుకొన్నారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి మాట్లాడుతూ జివియంసి కి చెందిన ఆదాయ వ్యయాలు, అప్పులు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా నాన్‌ప్లాన్ గ్రాంట్, 010 పద్దు అమలు కావడం లేదని పేర్కొన్నారు. ప్రొఫెసనల్ ట్యాక్స్ వసూలు, జివియంసిలో పరిపాలన స్ట్రక్చర్ గురించి వివరించారు. ఎన్నికలు జరగనందున 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాలేదని పేర్కొన్నారు.

అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విజయ్ మనోహర్ 2016-17, 2017-18 ఆర్థిక



సంవత్సరాలకు సంబంధించిన ఆదాయ, వ్యయవివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మున్సిపల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు యస్.యస్ వర్మ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీలో పనిచేస్తున్నాయని, వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోడానికి పరిశీలించాల్సిందిగా కోరారు.

సమావేశంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, పి.డి యుసిడి డి.శ్రీనివాసన్, ఏడిహెచ్ యం.దామోదర్, నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ యం.సురేంద్ర, యలమంచిలి కమిషనర్ రాజు, యస్.ఇలు, హెచ్.ఓ.డిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ గ్రామానికి రెండేసి రోడ్లు మంజూరు

## ఎంపిపి సుకల రమణమ్మ



నర్సీపట్నం: ప్రతి గ్రామానికి అదనంగా మరొక రెండేసి రోడ్లు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైనట్లు ఎంపిపి సుకల రమణమ్మ తెలిపారు. శుక్రవారం యరకన్నపాలెంలో గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కృషితో ఈ రోడ్లు మంజూరయ్యాయన్నారు. ఇంకా గ్రామాల ఎవరికైనా కావాలంటే తెలియజేయాలన్నారు గ్రామానికి మంజూరైన ఇళ్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల అంగన్వాడీ కేంద్రం, రేషన్ షాప్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయమాధవి, పిఆర్‌జి, గ్రామ టిడిపి నాయకులు శ్రీరామూర్తినాయుడు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం



నర్సీపట్నం: జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నర్సీపట్నం మార్కెట్ యార్డ్‌లో ఏపీయూడబ్ల్యూజే నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సిఐ సింహాద్రి నాయుడు, తహశీల్దార్ వివి.రమణ ముఖ్య అతిథులుగా విచ్చేసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

జర్నలిస్టులు ఇలాంటి సేవా కార్య క్రమాలు చేయడం సమాజానికి స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సిహెచ్‌బిఎల్. స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి రాము, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సెక్రటరీ ఎడి బాబు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నర్సీపట్నం అధ్యక్షుడు లంక శివ కుమార్, కార్యదర్శి చింతల కిషోర్ కుమార్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బాలల హక్కులకు విఘాతం కలగనీయరాదు

## రవీంద్ర భారతిని సందర్శించిన సిఆర్‌పిఎఫ్ నిజనిర్ధారణ కమిటీ



విశాఖపట్నం: ఇటీవల లాసన్స్ బే కాలనీలోగల రవీంద్ర భారతి పాఠశాలనందు విద్యార్థులకు సరియైన మౌలిక వసతుల కల్పన లేమి గురించి మంత్రి గంటాకు వివరించిన విషయం తెలుసుకుని సిఆర్‌పిఎఫ్ నిజనిర్ధారణ కమిటీ సభ్యులు రవీంద్ర భారతిని సందర్శించారు. ఈ సందర్భంగా సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల కనీస మౌలిక వసతులు కల్పించాలని, అందుకు ఎట్టి పరిస్థితులలోనూ విఘాతం కలిగించరాదని పేర్కొంటూ ఆ పాఠశాల డీన్ ఎన్. రవిప్రసాద్, ప్రిన్సిపాల్‌లనుండి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో బాలల సంక్షేమానికే కాకుండా వారి హక్కుల పరిరక్షణకు కూడా కట్టుబడి ఉన్నామని గొండు సీతారాం అన్నారు. ఈ కార్యక్రమంలో నిజనిర్ధారణ కమిటీ సభ్యులు, ఫోరం జిల్లా అధ్యక్షుడు పి. సత్యకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి. శకుంతల, జిల్లా ఉపాధ్యక్షుడు తిర్లంగి హరి, ప్రధాన కార్యదర్శి జి.వి. కుమార్‌లు పాల్గొన్నారు.

# 20న సాగర తీరాన శ్రీ విష్ణు హారతి

సాగర్‌నగర్: గురు కొండవీటి జ్యోతిర్మయి సెంట్రల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గురుకొండవీటి జ్యోతిర్మయి సారథ్యంలో లోకకళ్యాణార్థం కార్తీకమాసం క్షీరాబ్ధి ద్వాదశిని పురస్కరించుకొని ఈ నెల 20వ తేదీన సాయంత్రం 5 గంటలకు రామకృష్ణ బీచ్ సబ్‌మెరైన్ ఎదురుగా గల అన్నమాచార్య మండపం వద్ద శ్రీ విష్ణు హారతి పేరిట ఆధ్యాత్మికోత్సవం జరుగుతుందని ప్రోగ్రామ్ కన్వీనర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ తెలిపారు. 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు సబ్‌మెరైన్ ఎదురుగా గల సాగరతీరాన ప్రముఖ సంకీర్తన గాయని అమ్మ కొండవీటి జ్యోతిర్మయి సాగరతీరాన సముద్రునికి శ్రీ విష్ణు హారతిని సమర్పిస్తారు. అనంతరం అన్నమాచార్యుని మండపం వద్ద ఆధ్యాత్మిక ఉత్సవాన్ని నిర్వహించెదరు. కావున మహిళలు ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు యావన్మంది అధిక సంఖ్యలో పాల్గొని సాగరతీరాన నిర్వహించే శ్రీ విష్ణు హారతి ఆధ్యాత్మిక ఉత్సవంలో పాల్గొని జయప్రదం చేయమని ట్రస్టీ కె.చలపతిరావు కోరుచున్నారు.

# డప్పు కళాకారులకు పింఛన్లు

రోలుగుంట: మండలంలో అర్హత కలిగిన డప్పు కళాకారులు ఈ నెల 19వ తేదీలోగా పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపిడిఒ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. 50 ఏళ్లు నిండి, తెల్లరేషన్ కార్డు కలిగిన వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. తాము డప్పు కళాకారులమని స్వీయ దృవీకరణ పత్రం ఇస్తే సరిపోతుందన్నారు.

## ఆదరణ పనిముట్లు పంపిణీ

నర్సీపట్నం: ఆదరణ పథకం ద్వారా నాణ్యత గల పనిముట్లను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం సంతోషకరమని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. శుక్రవారం లబ్ధిదారుల కు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లా డుతూ ప్రభుత్వం అత్యాధునిక యంత్రాలను చేతి వృత్తుల వారికి పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఒ జయ మాధవి, సూపరిండెంటె ంట్ రమణ బాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రన్న బీమా అందజేత



కంచరపాలెం: 37వ వార్డు పరిధిలో గల శివలింగాపురం గ్రామంలో నివసిస్తున్న వాసుపల్లి ఎరుకు రాజు వ్యక్తి అకస్మాత్తుగా మరణించటంతో చంద్రన్న బీమా డబ్బులు రూ.5,000 /- రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు .మిగిలిన డబ్బులు తమ బ్యాంకు అకౌంట్‌కి త్వరలోనే జమ చేయిస్తామని రాష్ట్ర గొర్రెలమేకల ఫెడరేషన్ డైరెక్టర్, 37 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంకల అప్పారావు తెలియజేసారు.

# 18న వన సమారాధన

## శ్రీవరాహలక్ష్మీనరసింహా బ్రాహ్మణ సంక్షేమసంఘం

సింహాచలం: శ్రీ వరహాలక్ష్మీనరసింహా బ్రాహ్మణ సంక్షేమ సంఘం సింహాచలం వారి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన మహోత్సవం 18వ తేదీ ఆదివారం కృష్ణాపురం సెంట్రల్ జైలు ఎదురుగా ఉన్న కాశిరాము తోటలో ఏర్పాటు చేయడమైనదని, కనుక బ్రాహ్మణులు యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, బ్రాహ్మణులలో ఏవిధమైన శాఖ బేధం, ప్రాంతీయ భేదం, తరతమ బేధం లేదని కనుక బ్రాహ్మణులు అందరూ అర్హులేనని, ప్రవేశానికి ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని, ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి రుద్రాభిషేకం, మహిళలకు కుంకుమపూజ ఉచితంగా పూజాసామాగ్రి అందజేయబడును అన్నారు. కనుక యావన్మందీ బ్రాహ్మణులూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మరింత సమాచారం కొరకు 9440317194, 9989542115 నంబర్లకి సంప్రదించవచ్చునని సంఘ సభ్యులు తెలియజేసారు.

# మైదానంలో కమ్ముకున్న పొగ మంచు

రావికమతం: మైదానంలో పొగ మంచు కమ్ముకుంటుంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయాన్నే కూలీ పనులకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 7 గంటలైనప్పటికీ మంచు వీడకపోవడంతో ద్విచక్ర వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణించాల్సి వస్తుంది.

# మైక్యూర్ ఆసుపత్రి నందు 440 గ్రాముల నవజాతి శిశువు జననం

విశాఖపట్నం: అద్భుతాలపై ప్రజలకు నమ్మకం నెమ్మదిగా క్షీణిస్తున్న సమయంలో మాధురి తన అనుభవాలను మనతో పంచుకున్నారు. తన గర్భస్థ శిశువుల విషయంలో ఆమె పీడకలకు ఊరట లభించింది. మాధురి గర్భాశయం బలహీనంగా ఉండటం వల్ల ఆమె తన గర్భాన్ని నవమాసాలు కొనసాగించలేక పోయారు. తల్లి బిడ్డలకు తలెత్తబోవు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారు విశాఖపట్టణానికి చెందిన తల్లి పిల్లల ఆసుపత్రి అయిన మైక్యూర్ ఆసుపత్రిని ఆశ్రయించారు. అందులో గల నవజాత శిశువుల స్పెషలిస్టు డాక్టర్ సాయి సునీల్ కిషోర్ ( నియోనెటోలోజిస్ట్ ) సంప్రదించగా , ఇటువంటి అతి తక్కువ బరువు గల శిశువులకు జీవించే అవకాశాలు పాశ్చాత్య దేశాలలో సైతం క్లిష్టమని తెలిపారు. అయితే అత్యాధునిక మౌలిక వైద్య వసతులతో పాటు అనుక్షణం పర్యవేక్షణ మాత్రమే ఈ తరహా శిశువులను సంరక్షించుకోగలుగుతారని తెలిపారు.

తల్లికి గర్భం రావటానికి లండన్ ఐ.వీ.ఎఫ్ కు చెందిన డాక్టర్ చంద్రారెడ్డి చికిత్స అవసరము పడింది. అటుపిమ్మట డాక్టర్ సాయి సునీల్ కిషోర్ మీద భారం వేసి ఆ దంపతులు మైక్యూర్ ఆసుపత్రిలో చేరారు. తేదీ జూన్ 11,2018న అత్యవసర సిజేరియన్ ద్వారా కవలలు జన్మించారు. వీరిలో ఒకరి బరువు 600 గ్రాములు కాగా మరొకరి బరువు కేవలం 440 గ్రాములు. ఇద్దరూ అతి తక్కువ బరువుతో పుట్టడంతో వారి ఊపిరితిత్తులు మరియు ఇతర అవయవాలు సక్రమంగా పనిచేసెంతగా లేవు.

ముఖ్యముగా 440 గ్రాములతో పుట్టిన చిన్నారి మాత్రము పెనుప్రమాదముతో అల్లాడిందని వారి తల్లి తండ్రి మాటలలో స్పష్టముగా తెలుస్తోంది. డాక్టర్ సాయి సునీల్ కిషోర్ మాట్లాడుతూ తన వైద్య అనుభవంలో అత్యంత క్లిష్టమైన శిశువులో ఇది ఒకటి అని, శిశువు ఎదుగుదల కూడా స్తంభించిందని, సహజముగానే ఇటువంటి వారిలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటంచేత తీవ్రమైన ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదముందని అభివర్ణించారు. ఈ శిశువుకు సుమారు 30 రోజుల పాటు వెంటిలేటర్ సహాయముతోపాటు మూడు వరాల వరకు



ఇంట్రావెనస్ న్యూట్రిషన్ ఇవ్వవలసి వచ్చిందన్నారు.

తేదీ 28 సెప్టెంబర్, 2018నకు ఆ నవజాత శిశువు యొక్క బరువు 1.6 కేజీలకు పెరిగిన తరువాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారన్నారు.

అయితే ఈ శిశువు ప్రస్తుతము సాధారణంగా ఆహారము తీసుకోవడముతో పాటుగా, తన కంటి చూపు, మెదడు యొక్క పనితీరు సక్రమంగా ఉన్నాయని, ఈ శిశువు అన్ని అవరోధాలు దాటి జీవించిందని డాక్టర్ సాయి సునీల్ కిషోర్ తెలిపారు.


**భారత ప్రభుత్వం**
**జౌళి మంత్రిత్వ శాఖ**
**0/0 డెవలప్‌మెంట్ కమీషనర్ (హాండీక్రాఫ్ట్స్)**
**వెస్ట్ బ్లాకు 7, ఆర్‌కె పురం, న్యూఢిల్లీ - 110066**

2018-19 సంవత్సరానిగానూ ఢిల్లీ హాట్, ఐఎన్ఎ వద్ద 01-15 డిసెంబరు, 2018 మరియు సూరజ్‌కుంట్, ఫరీదాబాద్ వద్ద 01-17 ఫిబ్రవరి, 2019 వరకు జరుగు మాస్టర్ క్రియేషన్స్ 2018లో పాలు పంచుకునేందుకు పెహ్‌నాక్ గుర్తింపు కార్డు కల్గిన హస్తకళల కళాకారుల నుంచి దరఖాస్తులు కోరుచున్నారు.
పైన పేర్కొనబడిన ఈవెంట్‌లో పాల్గొనేందుకు అవార్డు గ్రహీతల ఎంపిక కొరకు క్రింది విధంగా ప్రాముఖ్యత ఇవ్వబడును.
1. శిల్ప్ గురు
2. జాతీయ అవార్డు గ్రహీతలు/మాస్టర్ క్రియేషన్స్ 2017 మరియు అంతర్జాతీయ సూరజ్‌కుంట్ క్రాఫ్ట్స్ మేళా 2018లో పాల్గొనని ఎన్.ఎమ్.సిలు
3. ప్రతి హెచ్‌ఎస్‌సికు నిర్ధారించిన కోటా 1 లేదా 2 క్రింద కవర్ కానిచో అపుడు దానిని రాష్ట్ర అవార్డు గ్రహీతలు రాష్ట్ర మెరిట్ సర్టిఫికేట్‌దారులు కాదు) అనగా మాస్టర్ క్రియేషన్స్ 2017 మరియు అంతర్జాతీయ సూరజ్‌కుంట్ క్రాఫ్ట్స్ మేళా 2018లో పాల్గొనని వారిచే పూరించవచ్చు.
ఆసక్తి గల అవార్డులు పొందిన హస్తకళాకారులందరూ తమ సమ్మతిని పెహ్‌చాన్ ఐ కార్డును జారీ చేసిన ఫీల్డు ఆఫీసుకు 20.11.2018నకు ముందు పంపగలరు. తమ సమ్మతిని నేరుగా హెడ్‌క్వార్టర్స్ కార్యాలయానికి కూడా పంపగలరు. కాని అది ఏదేని ప్రాంతము నుంచి ఏదేని ఖాళీ మిగిలి ఉన్నపుడు మాత్రమే పరిగణించబడును. పాత లేదా డూప్లికేట్ ఐ కార్డు కల్గిన కళాకారులు అనుమతించబడదు. సమాచారమునకై www.handicrafts.nic.in ను దర్శించండి.

సీనియర్ అసిస్టెంట్ డైరక్టరు (ఎమ్ఎస్ఎస్)
ఫోన్: 011-26178675
ఇ-మెయిల్: mkt-dchc-textiles@gov.in

**davp 41103/11/0016/1819**

# విజయభాను

సంపాదకీయం

## శాంతికి, సమరానికీ..

భారతీయులు సొంత అంతరిక్ష నౌక ద్వారా గగన విహారం చేయడానికి మరో ముందడుగు పడ్డది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) బుధవారం జీఎస్ఎల్వీ-మార్క్ 3 వాహక నౌక ద్వారా 3,423 కిలోల బరువున్న జీశాట్-29 ఉపగ్రహాన్ని ప్రయోగించడం మన దేశ అం తరిక్ష పరిశోధనను మరోసారి ఆకాశమంత ఎత్తున నిలిపింది. జీఎస్ఎల్వీ-మార్క్ 3 అత్యంత శక్తిమంతమైన వాహక నౌక. భారత్ ఇంత బరువైన ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి. తనకు బరువైన ఉపగ్రహాలను కూడా అత్యంత తేలికగా ప్రయోగించగల సత్తా ఉన్నదని మన అంతరిక్ష సంస్థ ఇస్రో తాజా ప్రయోగం ద్వారా చాటుకున్నది. దీంతో 2022 నాటికి మానవులతో కూడిన అంతరిక్ష నౌకను ప్రయోగించేశక్తి సామర్థ్యాలు కూడా ఇస్రోకు ఉన్నాయని స్పష్టమైంది. జీశాట్-29 ఉపగ్రహం అనేక అత్యాధునిక సాంతికేక పరిజ్ఞానాలను పొందుపరుచుకొని ఉన్నది. ఇందులోని అత్యాధునిక కెమెరాల మూలంగా నిర్దేశిత ప్రదేశాల పరిశీలన మరింత సునిశితమవుతుంది. దీంతో పాటు సమాచార ప్రసారం కూడా అత్యంత వేగంగా సాగుతుంది. ఇప్పటివరకు అందుబాటులో లేని కశ్మీర్, ఈశాన్యం వంటి ప్రాంతాలకు కమ్యూనికేషన్ సౌకర్యాలు అందించడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడుతుంది. అనేకరకాల ప్రజా అవసరాలకు ఈ ఉపగ్రహం ఉపయుక్తంగా ఉంటుందని తెలుస్తున్నది. 21వ శతాబ్దంలో ఆర్థికశక్తిగా ఎదుగుతున్న భారత్ అందుకు తగినట్టుగా శాస్త్ర సాంకేతిక పాటవాన్ని సంతరించుకుంటున్నది.

ప్రధాని నరేంద్ర మోదీ గత ఆగస్టు పదిహేనవ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భం గా ఎర్రకోటపై నుంచి మాట్లాడుతూ 2022 నాటికి మానవ సహిత అంతరిక్ష నౌకను ప్రయోగిస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు 2021 నాటి కే మానవ సహిత అంతరిక్ష నౌకను (గగన్యా న్) ప్రయోగించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. జీఎస్ఎల్వి మార్క్ 3 వాహక నౌక గగన్యా న్ అనే అంతరిక్ష నౌకను భూ సమీప కక్ష్యలో ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధమవుతున్నది. ఈ వ్యోమనౌకలోని ముగ్గురు శాస్త్రవేత్తలు ఐదు నుంచి ఏడు రోజుల పాటు కక్ష్యలో సంచారం చేసి మళ్ళా భూమికి చేరుకుంటారు. ఈ కొద్ది రోజుల్లో అనేక శాస్త్ర ప్రయోగాలను ఈ అంతరి క్ష నౌకలో సాగిస్తారు. అత్యంత శక్తిమంతమైన జీఎస్ఎల్వీ-మార్క్3 వాహకనౌకలను మరి న్ని తయారుచేసే భారీ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటున్నది. వచ్చే ఐదేండ్లలో పది జీఎస్ఎల్వీ- మార్క్3 వాహకనౌకలను తయారు చేయడానికి కేంద్ర క్యాబినెట్ దాదాపు నాలుగున్నవేల కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించింది. దీంతోపాటు చంద్రయాన్ - 2 ప్రయోగానికి కూడా ఈ జీఎస్ఎల్వీ- మార్క్ 3 ఉపయుక్తంగా ఉంటుంది. చంద్రయాన్ ప్రయోగం మొత్తం స్వదేశీ పరిజ్ఞానంతో సాగించాలని అంతరిక్ష పరిశోధనా సంస్థ నిర్ణయించింది. చంద్రుడిపై చుట్టూ పరిభ్రమిస్తూ రిమోట్ సెన్సింగ్ ద్వారా పరిశీలనలు జరుపడం (ఆర్బిటర్), చంద్రుడిపై వాహనాన్ని దింపడం (లాండర్), చంద్రుడిపై పరిరకం తిరుగాడటం (రోవర్) ద్వారా పరిశోధనలు సాగించడం చంద్రయాన్-2 లక్ష్యాలు. గగనయాన్కైనా, చంద్రయాన్కైనా ఈ జీఎస్ఎల్వీ-మార్క్ 3 కీలకమైన సాధనం. భారత్ అంతరిక్ష పరిజ్ఞానాన్ని శాంతియుత ప్రయోజనాల కోసమే ఉపయోగించుకుంటామని మొదటినుంచి చెబుతున్నది.

కానీ పలు శత్రు దేశాలు అంతరిక్షాన్ని సైనిక ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నప్పుడు మన దేశం కూడా అందుకు దీటుగా సమాయత్తం కాకతప్పదు. ఏ పరిజ్ఞానం శాంతియుత ప్రయోజనాల కోసం, ఏది సైనిక అవసరాల కోసం అనేది నిర్ణయించడం కష్టం. తగిన పరిజ్ఞానం ఉంటే ఉపగ్రహ వాహకాలైనా, క్షిపణులైనా తయారు చేసుకోవచ్చు. అంతరిక్షంలోని ఉపగ్రహాలను స్తబ్దం లేదా ధ్వంసం చేయడం ద్వారా శత్రుదేశాల కమ్యూనికేషన్ వ్యవస్థలను నాశనం చేయవచ్చు. ఈ కాలంలో పౌర అవసరాలకు కానీ, సైనిక ప్రయోజనాలకు కానీ ఉపగ్రహ కమ్యూనికేషన్ వ్యవస్థ ఎంత కీలకమో తెలిసిందే. పెద్ద దేశాలన్నీ అంతరిక్ష కక్ష్యలలోని ఉపగ్రహాలను ధ్వంసం చేసే ఆయుధ వ్యవస్థలను (యాంటీ శాట్లైట్ వెపన్స్ లేదా ఎశాట్) తయారుచేసి పెట్టుకున్నాయి. అంతరిక్ష కక్ష్యలోని తమ కాలం చెల్లిన ఉపగ్రహాల ను ధ్వంసం చేయడం ద్వారా తమ సామర్థ్యాన్ని పరీక్షించుకున్నాయి. 1980 నుంచే అమెరికా, సోవియెట్ యూనియన్ ఈ ఏర్పాట్లపై దృష్టిపెట్టాయి. గతేడాది జనవరిలో చైనా తన సొంత ఉపగ్రహాన్ని పేల్చివేసి పరీక్షించుకున్నది. ఈ పరిణామాన్ని అమెరికా కూడా పరిగణనలోకి తీసుకున్నది.



మధురవాడలోని వైజాగ్ కన్వెన్షన్లో ఇండియా జ్యూవెలరీ ఫెయిర్ను రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ నెల 16వతేదీ నుండి 18వతేదీ వరకు ఇది కొనసాగుతుంది. సంప్రదాయ ఆభరణాలు, పెళ్లి జ్యూవెలరీ, పురాతన జ్యూవెలరీ, టెంపుల్ జ్యూవెలరీ, కుందన్ జ్యూవెలరీ, జడే, పాలికి, తెవ జ్యూవెలరీ, డిజైనర్ జ్యూవెలరీ, సిల్వర్ జ్యూవెలరీ, ఇంకా అనేక సమకాలిన డిజైన్లను ప్రదర్శనలో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## 41వవార్డు లో టీడీపీ కార్యకర్తల సమావేశం




కంచరపాలెం : జీవీఎంసీ 41 వార్డ్ టిడిపి కార్యకర్తలు సమావేశం వార్డు పరిధిలో ఉన్న సుభాష్ నగర్లో శుక్రవారం జరిగింది .వార్డు టిడిపి అధ్యక్షుడు పెంటకోట త్రినాధరావు ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు జన్మభూమి కమిటీ సభ్యులు కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు పి గణబాబు వార్డులో ఇటీవలి నగర దర్శిని నగర వికాసిని కార్యక్రమంలో కార్డులు రెండు పర్యాయాలు పర్యటించారని ఈ కార్య క్రమంలో ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ఆయన పేర్కొన్నారు .అదేవిధంగా వార్డు అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే రెండు కోట్ల అభివృద్ధి పనులు ఆయన నేతృత్వంలో జరిగాయని ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కింద రూ 2. లక్షల 50 వేలు రూపాయలను 130 మందికి ఆసవానిపాలెం ప్రాంతంలో ఉన్నవారికి ఇవ్వడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వార్డులో కాకుండా నియోజవర్గంలోనే ఎంతో మంది లబ్ధి పొందుతున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి మాజీ కార్పొరేటర్ పెంటకోట వీర లక్ష్మి ,నాయకులు జన్మభూమి కమిటీ సభ్యులు కార్తిక్ (కుట్టా), నాగాల అప్పల్రాజు, సుధాకర్ ,బి శ్రీనివాసరావు, సంతోష్ కుమార్, కె రాము, కెవి రమణ కె రాజు ,దేవుడు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఎన్ఎఫ్ సంస్థ మేనేజర్కు

### గీతం పిహెచ్డి అవార్డు



విశాఖపట్నం : విశాఖలోని ఎస్ఎన్ఎఫ్ సంస్థలో రీసెర్చి అండ్ డెవలప్మెంట్ విభాగం మేనేజర్గా విధులు నిర్వహిస్తున్న కె.కిరణ్కుమార్ రసాయన శాస్త్రంలో చేసిన పరిశోధనలకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పిహెచ్డి అవార్డును ప్రకటించింది. చమురు శుద్ధి కర్మాగారాలలో, సిరామిక్ పరిశ్రమలలో ఉత్పాదక వ్యయాన్ని తగ్గించేందుకు 'పాలికార్బాక్సలేట్ డిప్రసెంట్స్ తయారీ' పై పరిశోధన జరిపిన డాక్టర్ కె.కిరణ్కుమార్ తన పరిశోధన పరిశ్రమలకు ప్రయోజనంగా నిలుస్తుందని తెలిపారు.

## సాంకేతికతతో ప్రజలకు చేరువగా పరిశోధనలు

ఆంధ్రాయూనివర్శిటి : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో మేలైన పరిశోధనలు ప్రజలకు మరింత చేరువకావడం హర్షించదగ్గ పరిణామం అని ఆంధ్రా యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య కెవి.రమణ పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఎయులోని డాక్టర్ విఎస్.కృష్ణాలైబ్రరీ ఆధ్వర్యంలో యాక్సిస్ జర్నల్ లిటరేచర్-జె గేట్ ఉపయోగంపై శుక్రవారం ప్లాటినంజూబ్లీ అతిథిగృహంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఆచార్య కెవి.రమణ పాల్గొని ప్రసంగించారు. దేశంలోని వివిధ యూనివర్సిటీల్లో ఇటీవల కాలంలో పరిశోధనల స్థాయి అనూహ్యంగా పెరిగిందని, అయితే సమాజానికి ఉపయోగపడే మరిన్ని క్వాలిటీ పరిశోధనలు రావాలన్నారు. గతంలో పరిశోధకులకు హార్డ్కాపీలే కీలకంగా ఉండేవని, కానీనేడు ఆదునిక సాంకేతికత సాయంతో ఆన్లైన్ లో సమాచారం అందుబాటులోకి వచ్చిందన్నారు. పరిశోధకులు ముందుచూపుతో వ్యవహరించి సమాజానికి ఉపయోగపడే కొత్త విషయాన్ని పరిశోధనాంశంగా తీసుకుని సునిశిత పరిశీలన చేయాలని కోరారు. జె.గేట్ ఇన్ఫర్మేటిక్స్ ఇండియాలిమిటెడ్ బెంగుళూరు ట్రైనింగ్ కన్సల్టెంట్ రవిశంకర్ మాట్లాడుతూ జె.గేట్లో పరిశోధకులు తమకు కావాల్సిన సమాచారాన్ని నిముషాల్లో పొందే విధానాలపై అవగాహన కల్పించారు. ఇటివల కాలంలో పరిశోధనా అంశాలు ఆయాపరిశోధకులు ఎంచుకునే విధానం, ప్రొఫెసర్ల మార్గదర్శకంపై కొన్ని విమర్శలు వస్తున్నాయని, కానీ జె.గేట్లో సంబంధిత అంశాలపై శోధించి తగు వాస్తవ అంశాలను ఎంచుకునే వెసులుబాటు ఉందన్నారు. ఇటీవల కాలంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ పరిశోధనల్లో నాణ్యత పెంచేందుకు అనేక మార్గదర్శకాలను అమలు చేయడం శుభపరిణామం అన్నారు. డాక్టర్ విఎస్.కృష్ణాలైబ్రరీ చీఫ్ లైబ్రేరియన్, సభాధ్యక్షులు ఆచార్య కె.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ పరిశోధకులకు ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పరిశోధనల్లో నాణ్యతను పెంచేందుకు ఆచార్యులు మరింత కృషి చేయాలని కోరారు. పరిశోధకులకు విభిన్న అంశాలపై మరింత సునిశిత అనుభవం ఉండాలన్నారు. ఈ సదస్సులో వర్సిటీలోని ఆచార్యులు, 100 మంది పరిశోధకులు పాల్గొన్నారన్నారు. ఈకార్యక్రమంలో సోషల్వర్కు విభాగాధిపతి ఆచార్య టి.శోభశ్రీ, ఎఇఆర్సి డైరెక్టర్ ఆచార్య గంగాధరరావు, ప్రొఫెసర్ ప్రసన్నశ్రీ, ఆచార్య లిల్లీ గ్రేస్, ఆచార్య ధనరాజు, గ్రంథాలయ సిబ్బంది మాధవ రావు, బిస్మిల్లా, హైమావతి, సైన్స్ కళాశాల, న్యాయ, ఆర్ట్స్, ఇంజనీరింగ్ కళాశాలలనుంచి పరిశోధకులు పాల్గొన్నారు.

## డౌనూరులో పోలీసులు ముమ్మర తనిఖీలు

కొయ్యూరు : కొయ్యూరు ఎస్సై రుగ్మంధరరావు ఆధ్వర్యంలో కొయ్యూరు మండలం డౌనూరులో ముమ్మరంగా వాహనాల తనిఖీలను నిర్వహించారు. లైసెన్సులు, రికార్డులు లేనివారిపై అపరాద రుసుం విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రికార్డులు ఉండాలన్నారు. లైసెన్సులు లేకుండా వాహనాలను నడిపితే చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.

కవి సమయం

## మానవ జీవితం

బహు అమూల్యం మానవ జీవితం
రెప్పపాటు జీవితం నీటిబుడగ సమానం
గడిచే ప్రతిరోజు మృత్యువుకు చేరువ
మన సత్కర్మలు, ధర్మాచరణే
పై జీవితానికి పునాది
మానవ సేవతో తరిస్తూ
మంచిని పెంచుతూ, సంపదలు పంచుతూ
నలుగురితో ఒక్కరిగా కలిసి మెలిసి జీవిస్తూ
శాశ్వతానందాన్ని అనుభవిస్తూ
జీవితానికి సార్ధకత
చేకూర్చుకొనుటయే మన కర్తవ్యం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : కార్తీక; తిథి : నవమి ఉ.8.44 శతభిషం మ.12.23; రా.వ.7.20ల 9.04.

శనివారం 17-11-2018

a **మేషం** : శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్రం ధనం బాగా ఖర్చు చేశారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవటానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు.

c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిరచరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదురవుతుంది.

d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం.

e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి.

f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభమవుతాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యాదూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది.

g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది.

h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది.

i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకుతనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది.

j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవుతారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది.

k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

k **మీనం** :దైవ పుణ్య కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి. ముఖ్యమైన పనులు మీరే చేసుకోవడం మంచిది. రాజకీయాల్లోని వారికి శత్రువులు అధికమవుతున్నారని గమనించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.



## సంపదలను ప్రసాదించే శివుడు

సంకీర్తన

జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడి లేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయటపడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమ శివుడిని పూజించడం వలన ఫలితం ఉం టుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబు తున్నాయి. సోమవారం పరమ శివుడికిఅత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరు తాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

### ఆపదలు తొలగించే అమ్మవారు

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని ..

సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.

అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమ ర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి.

అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# 40వ వార్డులో గ్రామదర్శిని

కంచరపాలెం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని నగర దర్శిని ప్రత్యేక అదికారి జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్.రమణ మూర్తి పెర్కొన్నారు. ఈ మేరకు 40 వ వార్డు పరిది జ్యోతి నగర్ వద్ద శుక్రవారం గ్రామ దర్శిని కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లడుతూ ప్రభుత్వ అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారని వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం అదికారులు వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈకార్యక్రమంలో జీవీఎంసీ జోన్ -4 ఈ ఈ నర్సింహరావు వార్డు మాజీ కార్పొరెటర్ పాలమర శెట్టి నర్శకుమారి టీడీపీ వార్డు నాయకులు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## పరవాడలో
# కరుణ తరంగణి చెక్కులు పంపిణీ



పరవాడ: మండల కేంద్రమైన పరవాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారము ఎన్టీఅర్ కరుణ తరంగణి చెక్కుల పంపిణి కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్దానిక శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి హజరై అతని చేతులుమీదగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ఇంచార్జ్ బండారు అప్పలనాయుడు, అర్ ఇసియస్ చైర్మెన్ మలసాల రమణారావు, జడ్పిటిసి పైల జగన్నాధరావు, ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, మండల పార్టి ప్రెసిడెంట్ బొండా సన్నిదేముడు, మండల టిడిపి ప్రదాన కార్యదర్శిపైలరామచంద్రరావు, రెడ్డి శ్రీనువాసురావు, రౌతు శ్రీనువాసురావు, వియ్యపు చిన్నా, కూండ్రపు శ్రీరామూర్తి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# చల్లా గాయిత్రికి ఏయూ డాక్టరేట్
## పర్యావరణ శాస్త్రంలో పరిశోధన



ఏయూ : ఆంధ్ర విశ్వ విద్యాలయం పర్యావరణ శాస్త్ర విభాగ పరిశోధకురాలు చల్లా వి.అర్.ఎల్ గాయిత్రికి వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ అచార్యులు ఇ.యు.బి రెడ్డి పర్యవేక్షణలో ' ఏన్ అసెస్మెంట్ ఆఫ్ టాక్సిక్ మెటల్ కంటెంట్ ఇన్ ఫ్రీక్వెంట్లీ కంజ్యూమ్డ్ గ్రీన్స్ అండ్ వెజిటబుల్స్ ఫ్రం త్రీ మేజర్ మార్కెట్స్ ఆఫ్ విశాఖపట్నం' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా గాయిత్రిని విభాగ అచార్యులు పరిశోధకులు అభినందించారు.

# ఆదరణ కుట్టుమిషన్ల పంపిణీ

విజయనగరం : ప్రతీ కుటుంభానికి 10వేలకు మించి ఆదాయం సంపాదించే మార్గం చూపించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదరణ పథకం ద్వారా ఆధునిక పనిముట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆదరణ పథకం ద్వారా మంజూరైన కుట్టుమిషన్లను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి ఉండడం తెలుగు ప్రజల అదృష్టమన్నారు. ప్రజలందరూ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఆర్ధికంగా తోడ్పాటును అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోందన్నారు. ఆదరణ ద్వారా పనిముట్లు పొందిన వారు వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్ధికంగా బలోపేతం కావాలన్నారు.

# నూకాంబిక అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపు



అనకాపల్లి : పట్టణంలో నూకాంబిక అమ్మవారి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు ప్రారంభమైంది. ఉదయం 11 గంటల నుండి సిబ్బందితో పాటు, శ్రీవారి సేవకులు ఈ లెక్కింపులో పాల్గొని అమ్మవారి ముడుపులు, మొక్కుబడులు లెక్కించడం ప్రారంభించారు. దేవస్ధానం సహాయ కమీషనర్ సుజాత ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ సభ్యులు మాజీ చైర్మన్ వెంకటరావు, తదితరులు పాల్గొని లెక్కింపును పర్యవేక్షించారు. ఉండి లెక్కింపు ద్వారా 15 లక్షల 48 వేల 867 అన్నదానానికి, గోల్డ్ 57 గ్రాములు, సిల్వర్ 1360 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. 66 రోజులకి ఈ ఆదాయం లభించింది. గత సంవత్సరం 77 రోజులు 17 లక్షల 2 వేలు 428 రూపాయలు బంగారం 48 గ్రాములు సిల్వర్ పదహారు వందల గ్రాములు అన్నదానం 2048 1 రూపాయలు వచ్చింది గతం కంటే దసరాల్లో భక్తులు అధిక సంఖ్యలో రావడం వల్ల ఈ ఆదాయం సమకూరింది.

## పుస్తకపఠనం ద్వారా
# విజ్ఞానం పెంపొందుతుంది



సింహాచలం : 72వ వార్డు అడవివరం గ్రంథాలయంలో 51వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు గ్రంథాలయ అధికారి పద్మజ ఆధ్వర్యంలో పాఠకుడు బిబి రాజేంద్రప్రసాద్ ప్రముఖుల చిత్రపఠాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి ముఖ్యమైన కార్యక్రమాల్లో ప్రముఖులను స్మరించుకోవటం మనకు ఎంతో అనందం అన్నారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందించబడుతుందని, జ్ఞాన సముపార్జనతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. గ్రంథాలయాలలో పుస్తకాలను చదివించడం ప్రజలకు అలవాటు చేయలన్నారు. గ్రంథాలయాల ద్వారా ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. చరిత్రలో దాగి ఉన్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడుతుందన్నారు..

## సంఘటితంగా ఉద్యోగ సాధనకు ఉద్యమిద్దాం



మాకవరపాలెం : అందరూ కలిసి ఉద్యోగ సాధనకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని నిర్వాసితులు, నిరుద్యోగుల సంఘం అద్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు పిలుపునిచ్చారు. మండలంలో రాచపల్లి గ్రామం నిరుద్యోగులంతా కలిసి సంఘంగా ఏర్పాటై రిజిస్ట్రేషన్ చేయించిన సంధర్భంగా వారితో యర్రాపాత్రుడు మాట్లాడారు. డివిజన్ లోని అన్ని గ్రామాల నుంచి ఇలా సంఘాలుగా ఏర్పాటు కావాలన్నారు. ఒక్కరిగా సాధించలేనిది, సంఘాలుగా సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. దీనిలో భాగంగా అన్రార్ పరిశ్రమ ఏర్పాటైతే ప్రత్యేక్షంగా, పరోక్షంగా వేల కుటుంబాలకు జీవనోపాధి దొరుకుతుందన్నారు. గతంలో ఇదే ఉద్దేశ్యంతో గతంలో పరిశ్రమ ఏర్పాటుకు సహకరించిన విషయాన్ని గుర్తుచేశారు. వీలైనంత తొందరలో అన్ని గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు కావాలని ఆయన కోరారు. సమావేశంలో రాచపల్లి కమిటీ సభ్యులు రుత్తల తాతాజీ, అడిగర్ల శ్యాంకుమార్, రుత్తల చినబాబు, రుత్తల నటరాజ్, కిల్లాడ సతీష్, లాలం దుర్గ , రుత్తల రాజశేఖర్, మాకిరెడ్డి సత్తిబాబు, అడిగర్ల నూకరాజు, బేతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలు వ్యక్తిగత శుభ్రతపై దృష్టి సారించాలి
## ఐసిడిఎస్ అర్బన్-1 సిపిఓ బి.పద్మావతి



విశాఖపట్నం : 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిశోర బాలికలు వ్యక్తి గత శుభ్రత పై దృష్టి సారించాలని ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1సి.పి.ఓ బి.పద్మవతి పెర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 35 వ వార్డు పరిది జై ప్రకాష్ నగర్ వద్ద అంగన్వాడీ కేంద్రం మహిళా శిశు అభ్బివృధి విబాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కిశోర బాలికలకు, అంగన్వాడీ కార్యకర్తలకు అవగహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గున్న ఆమే ఈ సందర్బంగా మాట్లాడుతూ ముఖ్యంగా కిశోర బాలికలు పౌష్ఠిక ఆహరం తీసుకొవాలని క్రమం తప్పకుండ ఆకు కూరలు , పండ్లు తీసుకొవాలని సూచించారు. అదేవిదంగా రక్త హీనత ఉన్న గర్బిణి స్త్రీ లను గుర్తించి సంజీవిని కిట్లను అందజేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బాగంగా మహిళా శిశు అభ్బివృధి విబాగం అధికారిణి దుర్గా తక్కవ ఖర్చు తో ఎక్కువ పోషక విలువలు గల పౌష్టిక ఆహరం తయారు చేసే వివిద వంటకాల తయారీపై తర్ఫీదునిచ్చారు.అంతకుముందు గర్భిణి స్త్రీలకు బాల సంజీవిని కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ అర్బన్ -1 సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కిశోర బాలికలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ గృహాల మంజూరు ఎన్నికల మాయ
## జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు సీతారాం



అనకాపల్లి : అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో దశాబ్ద కాలంగా నిర్మాణంలో ఉన్న గ ృహ సముదాయానికి హడావుడిగా రంగులు వేసి లబ్దిదారులకు అందజేయాలనుకోవడం కేవలం ఎన్నికల మాయ అని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం విమర్శించారు. శుక్రవారం సాయంత్రం ఆయన పార్టీ క్యాడర్ తో కలిసి గ ృహ సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ భవంతులు బీటలు వారి ఉండడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 12 సంవత్సరాల క్రితం రాజీవ్ గ ృహ కల్ప పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకు ఇప్పుడు పసుపు రంగు వేసి ఎన్టీఆర్ గ ృహాల పేరుతో మంజూరు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా ఇక్కడ చేసిన అభివ ృద్ధి ఏదీ కనిపించడం లేదన్నారు. 744 మంది లబ్ధిదారులు ఇక్కడ ఇళ్లు పొందుతారని వారందరికీ నరసింహసాగర్ చెరువు నుంచి తాగునీరు సరఫరా చేయాల్సి ఉండగా వేసవిలో నీటి ఎద్దడి వస్తే నీరు ఎలా సరఫరా చేస్తారో చెప్పాలని నిలదీశారు. అలాగే ఎమ్మెల్యే పీలా గోవిందు దీనిపై నేరుగా స్పందించి భవంతుల నాణ్యత పై బహిరంగ నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతే తప్ప మసి పూసి మారేడుకాయ చందంగా ప్రజలను మోసం చేయాలనుకుంటే మాత్రం చూస్తూ ఊరుకునేది లేదని సీతారాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాండ్రేగుల సునీల్, గల్లా వినోద్, దాడి బుజ్జి, పాము పైడిరాజు, నిమ్మదల సురేష్ రంగా, సురభి హరీష్, మళ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

# వార్డు స్థాయి, జోనల్ స్థాయి మైక్రో ప్లాన్ రూపొందించండి-
## అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి



విశాఖపట్నం : జివియంసి పరిధిలోని వార్డు స్థాయి, జోనల్ స్థాయి మైక్రో ప్లాన్స్ను రూపొందించాలని అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి పేర్కోన్నారు. కాన్ఫరెన్స్ హాలులో అందరు అధికారులు సిబ్బందితో స్వచ్ఛ సర్వేక్షణ్ 2019 నిబంధనల అమలుపై శుక్రవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్తో సమావేశాలు నిర్వహించి చైతన్యవంతం చేయా లని పేర్కోన్నారు. అదేవిధంగా అందరు అపార్ట్మెంట్ వాసులు వారి వివరాలను రిజిస్టర్ చేసుకొనేలా చూడాలని కోరారు.అన్ని కమర్షియల్ కాంప్లెక్స్లలో డస్ట్బిన్లు ఉండేలా చూడాలని పేర్కోన్నారు. ప్రజారోగ్యానికి, స్వచ్ఛ నిబంధనలు పాటించని వారికి జరిమాన విధించాలని కోరారు. అదేవిధంగా రెండవ, మూడవ, నాలుగవ జోన్లలో దశలవారీగా బిన్ ఫ్రీ అమలు చేయాలని పేర్కోన్నారు. ఇంటింటి నుండి చెత్త సేకరణకు మైక్రో ప్లాన్ రూపొందించి అన్ని గృహాలు కవర్ అయ్యేలా చూడాలని హితవు పలికారు. 2019 స్వచ్ఛసర్వేక్షణ్ నిబంధనలు అమలు చేయడం ద్వారా స్వచ్ఛ విశాఖ సాధన లక్ష్యంగా పనిచేయాలని కోరారు. అందరు శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు ప్రజలను చైతన్యవంతం, భాగస్వాములను చేయడం ద్వారా ఉత్తమ ర్యాంక్ సాధనకు చొరవ చూపాలని పేర్కోన్నారు. నగరంలోని 343 పబ్లిక్/ కమ్యూనిటీ టాయిలెట్లను స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే జనవరి 4, 2019 నుండి జనవరి 31, 2019 వరకు నిర్వహిస్తున్నందున స్వచ్ఛ టాయిలెట్స్ నిర్వహణ లక్ష్యంగా నిర్వహించాలని సూచించారు. బహిరంగ, మల, మూత్ర విసర్జన లేకుండా చూడడం ద్వారా ఉత్తమ ర్యాంక్ సాధించాలని పేర్కోన్నారు. టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచడంతో బాటు సైనేజి, లైటింగ్ సూచించిన ఇండికేటర్స్ అమలు ద్వారా నగర/టాయిలెట్స్ పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు.ప్రజలు, ఆసక్తిగలవారు నగరంలో నిర్దేశించిన గోడలపై మ్యూరల్ చిత్రాలు చిత్రించడం ద్వారా సుందరీకరణకు దోహదపడాలని కోరారు. ప్రజలు, ఆర్టిస్టులు ప్రజారోగ్య అధికారులను సంప్రదించాలని కోరారు. అదేవిధంగా 5 నుండి 10 నిమిషాల స్వచ్ఛతపై లఘు చిత్రాలను రూపొందించి అందజేయడం ద్వారా పోటీలో పాల్గోనవచ్చునని పిలుపునిచ్చారు. ప్రథమ బహుమతి 50వేలు, ద్వితీయ బహుమతి 25వేలు, తృతీయ బహుమతిగా 15 వేలు అందజేస్తారని అదేవిధంగా ఉత్తమ సందేశాత్మక లఘు చిత్రాలకు కన్సోలేషన్ బహుమతులుంటాయని పేర్కోన్నారు. సమావేశంలో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, పి.డి యుసిడి డి.శ్రీనివాసన్, సిపి సురేష్, అందరు యస్.ఇలు, జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్లు తదితరులు పాల్గోన్నారు.

# అంగన్వాడీ పథకాలను సక్రమంగా అందించాలి

రోలుగుంట : అంగన్వాడీ పథకాలను సక్రమంగా అందించాలని తహశీల్దార్ జాన్సన్ అన్నారు. శుక్రవారం మండలంలోని కె.నాయుడుపాలెంలో నిర్వహించిన గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలకు అదనపు పౌష్టికాహారం అందించే పోషణ్ అభియాన్ పక్కాగా అమలు చేయాలని కోరారు. అంతకు ముందు గ్రామంలో ప్రతీ వీధిలో అధికారుల బృందం పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్యం నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా నివారణ చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఒపిఆర్డి లవరాజు, ఎంఇఒ కిరణ్మయి, ఎఒ విజేత, ఏపిఒ సూర్యమణి, మండల టీడీపీ అధ్యక్షుడు చంద్రమౌళి, యర్రంశెట్టి రాజారావు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న జనసేన శంఖారావం



విశాఖపట్నం: స్థానిక గురజాడ కళాక్షేత్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంఓ ఈనెల 18వతేదీన శంఖారావం నిర్వహించనున్నట్లు జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొలబంటి రాఘవరావు అన్నారు. సీబీఐ కూడలిలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపానెరు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై సభలో ప్రస్తావిస్తానని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని దీనిలో భాగంగా ఈనెల 18 ఆదివారం ఈ శంఖారావం నిర్వహి స్తున్నట్లు చెప్పారు. ఈ సభకు 15 నియోజక వర్గాలలోని ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభ నిర్వహణకు ముందుగా తూర్పు నియోజకవర్గం పరిధిలో భారీ వాహన ర్యాలీ వుంటుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు పాకా సత్యనారాయణ, కాజా సత్యనారాయణ, చల్లా సురేష్, రాపేటి ఉమా మహేశ్వరరావు, శ్రీనివాస్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute. No. 88/2018**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Waltair Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. J.Ramana Kumari & Others ...Opponents**

**OP1 : Jayathi Ramana Kumari, W/o. Uma Maheswara Rao, Hindu, Aged 51 years, R/o.D.No.38-39-24/4, F.No.4, S.K.Residential, Bapuji Nagar,104 Area, Visakhapatnam-7.**
**OP2 : Jayathi Uma Maheswara Rao, S/o. Apparao, Hindu, Aged 57 years, R/o.D.No.38-39-24/4, F.No.4, S.K.Residential, Bapuji Nagar,104 Area, Visakhapatnam-7.**
**OP4 : Adapa Balamnaidu, S/o. Chiranjeevi naidu, Hindu, Aged 49 years, R/o. Qtr.No.500/1, BNITN Colony, Waltair, R.S.S.P., Visakhapatnam-4.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **06-12-2018 at 11.00** A.M in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 06-12-2018**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OFCHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute. No. 44/2018**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Gopalapatnam Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. B.Hari Venkata Krishna & Others ...Opponents**
**OP2: Uppala Venkata Satya Surya Sankara Rao, S/o.Venkata Satya Nageswara Rao, Hindu, Aged 48 years, D.No.44-39-8, Nandagiri Nagar, Chekkudurai Building, Akkayyapalem, Visakhapatnam-16.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able toanswer all material questions relating to the aboveDispute on **06-12-2018 at 11.00 A.M** indefault of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 06-12-2018**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P. SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

# జర్నలిస్టులు సమాజ శ్రేయస్సుకు కృషిచేయాలి



యానాం: సమాజంలో జరగుతున్న అనేక సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు విశేషంగా కృషిచేయాలని రైతు సంఘ మాజీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త, జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత మల్లాడి సత్తిబాబు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక మినీ సివిల్‌స్టేషన్‌లో జర్నలిస్టుల కార్యాలయంలో జాతీయ జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపి వారిని ఉద్ధేశించి మాట్లాడారు సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు అనేక అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి తమ వంతు కృషిచేయాలన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకన్నా యానాంలోని జర్నలిస్టులు అనేక అంశాలపై స్పందిస్తు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళడం అభినందనీయమన్నారు. యానాంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తు చేయవలసిన అనేక ప్రాజెక్టులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళు న్నారన్నారు.

అలాగే జరుగుతున్న అన్యాయాలపై కథనాలు ప్రచరిస్తున్నప్పటికీ అధికారులు స్పందించక పోవడవలన నిరుత్సాహం చెందకుండా పుదుచ్చేరి ఉన్నతాధికారుల దృష్టికీ తీసుకువెళ్ళాలన్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడటానికి వాటి పరిరక్షణకు జర్నలిస్టులు కలిసికట్టుగా నిలదీయాలన్నారు. అధికారులకు ఎల్లవేళ్ళలా ప్రజల అండదండలు ఉంటాయని రక్షణగా ఉంటారన్నారు. జర్నలిస్టులకు ఏ సమస్యలు వచ్చినా నా వంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఈ దినోత్సవంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దున్నా చక్రవర్తి అధ్యక్షతన సత్తిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కుక్కల బెడదను తొలగించాలి

యానాం: పట్టణ ప్రాంతంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న కుక్కల బెడదను తొలగించేలా అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఏ ప్రాంతంలో చూసినా కుక్కలు గుంపుగుంపులుగా సంచరిస్తు బయభ్రాంతుకు గురిచేస్తున్నాయని వీటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టకపోవడం ఈ బెడద మరింత ఎక్కువయ్యిందన్నారు. మున్సిపల్ కమీషనర్‌గా జి గౌరీసరోజ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఈ కుక్కల పట్టుకునే పరిస్థితి దాదాపుగా కనుమరుగైందన్నారు. దీంతో యానాంలో వేలాదిగా కుక్కల సంచారం అధికమయ్యిందన్నారు. స్కూల్‌కు వెళ్ళే పిల్లలకు ఏ ప్రమాదం ముంచుకుస్తుందోనని భయబ్రంతాలకు గురవుతున్నారన్నారు. కుక్కలను చంపకపోయినప్పటికీ వాటిని పట్టుకొని వేరే ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కుక్కల సంచారం ఫోటోలను పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌కు, చీఫ్ సెక్రటరీ అశ్వినీకుమార్‌కు ఫిర్యాదుచేయనున్నట్లు తెలిపారు.

# సత్యగిరి ప్రదక్షిణకు రోడ్డు సర్వం సిద్ధం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి గిరి ప్రదక్షిణ మహోత్సవం 23-11-2018 కార్తీక పౌర్ణమి శుక్రవారం ఉదయం 8 గం.ల నుండి ప్రారంభం అవుతుంది.కావున ఇప్పటికే గిరిప్రదక్షణకు సిద్ధం అయిన పాద చర రోడ్డు.అయితే గిరి ప్రదక్షిణ రోడ్డు బెండపూడి వద్ద జాతీయ రహదారి పుష్కర కాల్వ ప్రక్కనుండి ప్రారంభమై అక్కడ నుండి అన్నవరం దేవస్థానం పవర్ ఆఫీస్ వెనక వరకు సుమారు 3.5 కిలోమీటర్ల దూరం మేరకు మట్టిరోడ్డు పూర్తయింది.అయితే సత్యగిరి ప్రదక్షిణ పవర్ ఆఫీస్ నుండి అన్నవరం గ్రామం మీదుగా తొలిపావంచ మీదుగా కొత్త టోల్ గేటు, సుబ్బరాయపురం, రత్నగిరి రిసార్ట్స్, కరుణకుమారి, వై జంక్షన్, జాతీయ రహదారి 216 మీదుగా బెండపూడి పుష్కర కాల్వ వరకు తారు రోడ్డు 4 కిలోమీటర్లు మొత్తం కలిపి సుమారుగా 8 కిలోమీటర్ల వరకు గిరిప్రదక్షణ ఉంటుంది. గిరి ప్రదక్షిణ రోడ్డును ఇంత త్వరితగతిని పూర్తిచేసిన అన్నవరం దేవస్థానం పిఆర్వో తులా.రాముడును పలువురు గ్రామస్థులు, భక్తులు అభినందిస్తున్నారు.

# ఏఐటియుసి 16వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయ్యండి



యలమంచిలి: రాష్ట్ర ఏఐటియుసి 16వ మహాసభలు ఈ నెల 22, 23, 24 తేదిలో కర్నూల్‌లో జరుగుతున్నాయని ఏఐటియుసి జిల్లా కార్యధర్శి గనిశెట్టి ఏసుదాస్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ వర్కర్‌తో కలసి మహాసభ పోస్టర్‌ను విడుదలచేసి ఏసుదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలుపై ఈ మహాసభలల్లో చర్చించి భవిషత్ పోరాటాలకు సన్నద్ధం అవుతారని రాష్ట్రంలో అన్ని ప్రాంతాల నుండి ప్రతినిధులు ఈ మహాసభల్లో పోల్లొంటారని జాతీయ రాష్ట్ర స్థాయి ఏఐటియుసి నాయకులు పాల్గొంటారని ఈ మహాసభలను జయప్రధం చేయ్యాలని ఏసుదాస్ విజ్ఞప్తిచేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిహెచ్. వేంకటరమణ, వై. నూకరాజు, డి. నర్సింహ మూర్తి, జి. రమణ, డి. అధిమూర్తి, టి. నాగేశ్వర రావు, సిహెచ్. అన్నవరం తదితర్లు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అండగా నిలుస్తున్నారు. స్వంత నిధులతో పాటు ప్రభుత్వ నుంచి కూడా సాయం అందచేస్తున్నారు. విశాఖ దక్షిణం 29వ వార్డు అచ్చియమ్మపేటలో ప్రజాదర్బారు నిర్వహించారు. ప్రజాసమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన అల్లిపురంకు చెందిన గుంటా చిన్నారావు కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. కొబ్బరితోటకు చెందిన వడ్డాది లక్ష్మీ కుటుంబం దయనీయ పరిస్థితి తెలుసుకొని వారికి రూ. 5 వేలు అర్థిక సాయం అందించారు. నిరుపేద కుటుంబాలకు అన్నిలా అండగా ఉంటామని ఆందోళన చెందవద్దని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాసన సత్యనారాయణ, బర్రి కొదండం, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే ధ్యాయంగా పనిచేద్దాం

## సభ్యతం నమోదు సభలో విశాఖపట్నం జెడ్పి వైస్ ఛైర్పర్సన్ కొట్యాడ అప్పారావు

ఆనంతగిరి : మండలంలో టోకురు పంచాయతీ కంభవలస గ్రామంలో జరిగిన తెలుగుదేశం సభ్యతం నమోదు సభ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జెడ్పివైస్పెర్సన్ అప్పరావు ముఖ్యాతిది పాల్గొన్నారు ఆయన ఈ సదర్బంగా మాట్లాడుతూ పార్టీసభ్యత నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గతం కన్నా ఈ సంవత్సరం నమోదు కార్యక్రమం పెరగాలని కార్యకర్తలు, నాయకులు సమన్వాయం పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు.

అలాగే తెలుగుదేశం ప్రభుత్వం తోనే రాష్ట్రాభివృద్ధి గణనీయంగా పెరిగిందని ప్రతి గ్రామానికి ప్రతి ఊరుకి చంద్రన్నబాట పథకం ద్వారా రోడ్లు వేస్తున్నామని అలాగే చంద్రన్న భీమా, ఎన్టీఆర్వక్క గృహాలు జలశ్రీ అన్నా అంభృతం వెయ్యి రూపయులు పింఛను వంటి మరెన్నో సంక్షేమ పధకాలు ప్రభుత్వం అమలు చేస్తోందని ఓర్వలేక ప్రతిపక్షాలు దొంగ కూతలు కూస్తుంటారని భయపడకుండా నాయకులు కార్యకర్తలు ముందుకు సాగి పార్టీ గెలుపునకు అందరూ సమిష్టిగా కృషితో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఒకే గ్రామంలో 200 సభ్యతం ఒకేరోజు నమోదు జరగడం గమనర్వం అని వారు అన్నారు.

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బుజ్జిబాబు కార్యదర్శి ఆనందరావు నిర్మల సుశీల సార దోను సోము గంగులు జోగులు జె అప్పారావు చంద్రరావు జగన్ మండలటిడిపి నాయకులు అలాగే కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలతో జ్ఞాన సంపద పెంపొందించుకోవచ్చు

## - ఎస్‌టిఓ కర్రి జోగినాయుడు



యలమంచిలి, యలమంచిలి శాఖ గ్రంథాలయంలో 51వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయాధికారి వి. ఆనంద్ అధ్వరయంలో భారతీయ శిల్పా చిత్ర కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా లెక్చరర్లు పి.వి. సోమశేఖరం, కె. నాగేశ్వరరావు, ఎస్‌టిఓ కర్రి జోగినాయుడు, ఆడారి పూరిజగన్నాధం, రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ మరియు రిటైర్డ్ ఉపాధ్యాయులు వై. అప్పారావు, షేక్ అబ్దుల్, వి. పోలాచారి, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖ పట్నం: విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ స్పష్టం చేశారు. విశాఖ దక్షిణం 24వ వార్డులో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాతనగరం ఒకనాడు బంగారం వర్తకాలతో కళకళలాడేదని, ఇప్పుడు వర్తకం అంతా ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోవడంతో ఇక్కడ వ్యాపారం లేకపోవడంతో స్వర్ణకారుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. టిడిపీ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు అండగా నిలుస్తుందని, కార్పొరేషన్ ద్వారా వారికి చేయూత అందచేస్తుందన్నారు. తిరిగి ఈ ప్రాంతానికి గత వైభవం తీసుకువస్తామని ప్రకటించారు. విశాలమైన రహదారులు, ఫుట్‌పాత్‌లు పార్కింగ్ స్థలాలు, పచ్చదనంతో అద్భుతంగా తయారు చేస్తామని ప్రకటించారు. దీనికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గోడి నర్సింహాచారి, కొల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# 20న సాగర తీరాన శ్రీ విష్ణు హారతి

విశాఖపట్నం: గురు కొండవీటి జ్యోతిర్మయి సెంట్రల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గురుకొండవీటి జ్యోతిర్మయి సారథ్యంలో లోకకళ్యాణార్థం కార్తీకమాసం క్షీరాబ్ధి ద్వాదశిని పురస్కరించుకొని ఈ నెల 20వ తేదీన సాయంత్రం 5 గంటలకు అన్నమాచార్య మండపంవద్ద శ్రీ విష్ణు హారతి పేరిట ఆధ్యాత్మికోత్సవం జరుగుతుందని ప్రోగ్రామ్ కన్వీనర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ తెలిపారు. ప్రముఖ సంకీర్తన గాయని అమ్మ కొండవీటి జ్యోతిర్మయి సాగరతీరాన సముద్రునికి శ్రీ విష్ణు హారతిని సమర్పిస్తారు. అనంతరం ఆధ్యాత్మిక ఉత్సవాన్ని నిర్వహించెదరు. కావున మహిళలు ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు యావన్మంది అధిక సంఖ్యలో పాల్గొని సాగరతీరాన నిర్వహించే శ్రీ విష్ణు హారతి ఆధ్యాత్మిక ఉత్సవంలో పాల్గొని జయప్రదం చేయమని ట్రస్టీ కె.చలపతిరావు కోరుచున్నారు.

# 18న 'అవంతి'లో మహా రుద్రాభిషేకం

## ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం: ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ఈ నెల 18న సాయంత్రం 6 గంటలకు వందమంది నాగసాధువులతో మహా రుద్రాభిషేకం కార్యక్రమం అవంతీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు అనకాపల్లి ఎంపీ ముత్తం శెట్టి శ్రీనివాస్‌రావు అన్నారు. సీతంధార అయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రకృతి అనుకూలిస్తేనే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు చవి చూస్తున్నామని వర్షాల గురించి తుపానులు రావాలని కోరుకునే దుస్థితి నెలకొందన్నారు. ఆ పరిస్థితులు అధిగమించాలంటే దైవానుగ్రహం అవసరమని తెలిపారు. ఏడు అడుగుల మృత్తికా శివలింగానికి అభిషేకం జరుగుతుందన్నారు. తనకు అవంతీ విద్యాసంస్థలతోనే గుర్తింపు లభించిందని ఇది రాజకీయాలకన్నా గొప్ప గౌరమన్నారు.

డబ్బు, పదవి తాత్కాలిమని, దైవానుగ్రహం ముఖ్యమని పేర్కొన్నారు. అయ్యప్ప బ్రహ్మచర్య వ్రతాన్ని భంగంచేసే అధికారం ఎవరికీ లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది నా వ్యక్తిగత అభిప్రాయమని, భక్తుల మనోభావాలను గుర్తించి రివ్యూపిటీషన్‌ను సుప్రీంకోర్టు స్వీకరించాలని కోరారు.

# ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు,చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు.

# వైభవంగా 'అన్నప్రసాద వితరణ' ప్రారంభం



విశాఖపట్నం: పోర్టు సాలిగ్రామపురం కైలాసపురం ఆలయ సముదాయంలో గల శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయ ప్రాంగణంలో అఖిల భారత అయ్యప్పసేవా సంఘం మరియు విశాఖ శ్రీధర్మశాస్త్ర అన్నదాన ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అయ్యప్పస్వాముల మండల దీక్షలో భాగంగా 41 రోజుల ఉచిత అన్నప్రసాద వితరణ వైభవంగా ప్రారంభమైంది. ముందుగా అయ్యప్పస్వామి వారికి పంచామృత అభిషేకము, పూజాది కార్యక్రమాలు నిర్వహించినారు. తదుపరి సిఎంఆర్ గ్రూప్స్ అధినేత సంస్థ గౌరవాధ్యక్షులు మావూరి వెంకటరమణ అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ దైవారాధనలో అన్నప్రసాద వితరణకు ఎంతో ప్రాముఖ్యత వుంటుందన్నారు. అన్న ప్రసాదాన్ని స్వీకరించిన ప్రతి ఒక్కరికి ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఆత్మశాంతి కలుగుతుందన్నారు. అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గత 11 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నారాయణ సేవ నిర్వహిస్తున్న ఇరు సంస్థల ప్రతినిధులను ప్రశంసించారు. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఆదాల వేణుగోపాల్‌రెడ్డి, జి. వసంతరావులు మాట్లాడుతూ 41 రోజుల పాటు ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు సకల దీక్షలు స్వీకరించిన స్వాములకు అన్నప్రసాద వితరణ ఉచితంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇన్‌ఛార్జ్ ఎమ్.వి.రాజశేఖర్, అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం సభ్యులు, విశాఖ శ్రీధర్మశాస్త్ర అన్నదాన ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, అధికసంఖ్యలో వివిధ మాలలు ధరించిన స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాతలుగా అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం మరియు విశాఖ శ్రీధర్మశాస్త్ర అన్నదాన ఛారిటబుల్ ట్రస్ట్, మావూరి వెంకటరమణలు నగరానికి చెందిన పలువురు దాతలుగా వ్యవహరిస్తున్నారు. అధిక సంఖ్యలో స్వాములు పాల్గొనగా తొలిరోజున 3 వేల మందికిపైగా అన్నప్రసాద వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఆదాల వేణుగోపాలరెడ్డి, సంస్థ కార్యదర్శి జి.వసంతరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, సంస్థ కోశాధికారి అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ ఇంటర్వ్యూలను రద్దు చేయాలి

## ప్రొ॥రాధాక్రిష్ణ కమిటీని కలిసిన వై.యస్.ఆర్.యస్.యు.



విశాఖపట్నం: ఆంధ్రాయూనివర్శిటీ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ ఇంటర్వ్యూలలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేయబడిన విచారణ కమిటీ అయిన ప్రొఫెసర్ రాధాక్రిష్ణ నేతృత్వంలో ఉన్న కమిటీని వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం నాయకులు మరియు పరిశోధకులు సంయుక్తంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రాయూనివర్శిటీలో ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ఇంటర్వ్యూలు ఆంధ్రాయూనివర్శిటీ ఉపకులపతి నేతృత్వంలో గత నెలలో ఇంటర్వ్యూలు జరిగాయి. ఇంటర్వ్యూలలో పైరవీలకు, డబ్బుకు అంగట్లో సరుకులాగా అమ్మివేశారు. కేవలం ఇంటర్వ్యూలు నామమాత్రమే. ఎవరైతే ఎక్కువ పైరవీలతోటి, డబ్బుతోటి మరియు ఒకే సామాజిక వర్గానికి ఉపయోగపడేలాగా ఉద్యోగాలలో నియమించడం జరిగింది. అందులో భాగంగానే ఇన్షియల్ స్క్రూటినీ కమిటీ తమకు కావాల్సిన అభ్యర్థులకు ఎక్కువ మార్కులు వచ్చే విధంగా స్క్రూటినీ చేశారు. ఆ తరువాత ఇంటర్వ్యూలో 80 మార్కులు సెలక్షన్ కమిటీ ఛైర్మన్ 20 సబ్జెక్టు ఎక్స్‌పర్ట్ చేతిలో వుండుటవలన వారికి కావాల్సిన వ్యక్తులకు ఇంటర్వ్యూలో సెలక్ట్ చేయటం జరిగింది. యస్సీ, యస్టీ టీచర్స్‌కి సర్వీసు ఉన్నాకాని పోస్టులను పిల్‌చేయకపోవటం అనేక అనుమానాలకు తావిస్తుంది. అదేవిధంగా అభ్యర్థుల ఇంటర్వ్యూ ఫర్‌ఫార్మెన్స్ వీడియో రికార్డులను పరిశీలించాల్సిందిగా విద్యార్థి నాయకులు ప్రొఫెసర్ రాధాక్రిష్ణ గారిని కోరటం జరిగింది. తక్షణమే ఆంధ్రాయూనివర్శిటీలో ప్రొఫెసర్ ఉద్యోగాల ఇంటర్వ్యూలను రద్దుచుసి కొత్త నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు అరకు పార్లమెంట్ అధ్యక్షులు టి.సురేష్‌కుమార్, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్ యాదవ్, యస్సీ సెల్ విశాఖపార్లమెంట్ అధ్యక్షులు రెయ్యి వెంకటరమణ రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్, ఎమ్.కళ్యాణ్, ఎమ్.సురేష్, విద్యార్థి నాయకులు పి.సుధీర్‌పాల్, అనీల్, హథిరామ్‌నాయక్, క్రాంతికిరణ్, సాయికిరణ్ పరిశోధకులు జగత్‌రామ్, రాజ్‌కుమార్, స్వర్ణకిరణ్ మరియు అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

# చిత్రభాను

# అమర్ అక్బర్ ఆంటొని
## రివ్యూ








రవితేజ సినిమా అనగానే మొదట గుర్తుకొచ్చేది హాస్యమే. దర్శకుడు శ్రీనువైట్లదీ అదే పంథానే. మాస్ అంశాలు ఎన్ని ఉన్నా నవ్వించడం మాత్రం మరిచిపోరు. ఈ ఇద్దరి కలయికలో వచ్చిన దుబాయ్ శీను, వెంకీ చిత్రాలు మంచి వినోదాన్ని పండించాయి. విజయవంతమైన ఈ కలయికలో వచ్చిన నాలుగో చిత్రమే 'అమర్ అక్బర్ ఆంటొని'. ఇలియానా ఆరేళ్ల తర్వాత ఈ చిత్రంతో పునః ప్రవేశం చేసింది. ఇందులో రవితేజ మూడు అవతారాల్లో సందడి చేయబోతున్నాడని పేరు, ప్రచార చిత్రాలు చూస్తేనే అర్థమవుతోంది. మరి 'అమర్ అక్బర్ ఆంటొని'ల కథేమిటి? రవితేజ, శ్రీనువైట్ల కలిసి ఏ స్థాయిలో నవ్వించారు?

కథేంటంటే: అమెరికాలో స్థిరపడ్డ రెండు తెలుగు కుటుంబాలు ఒకటిగా జీవిస్తుంటాయి. వారు కలిసి చేస్తున్న వ్యాపార సంస్థలోని నలుగురు ఉద్యోగుల్ని కూడా వాటాదారులుగా చేర్చుకుంటారు. ఆ నలుగురూ వాటాలతో సంతృప్తి పడకుండా, మొత్తం వ్యాపార సంస్థపైనే కన్నేస్తూ ఆ రెండు కుటుంబాల్ని అంతం చేస్తారు. ఆ కుటుంబాలకి చెందిన అమర్ (రవితేజ), ఐశ్వర్య (ఇలియానా)లు మాత్రం తప్పించుకుంటారు. చిన్నప్పుడే చెరో దిక్కున వెళ్లిపోయినా... ఇద్దరూ తమ కుటుంబాల్ని అంతం చేసిన ఆ నలుగురిపై ప్రతీకారం తీర్చుకోవడమే లక్ష్యంగా బతుకుతుంటారు. మరి ఆ నలుగురిపై అమర్, ఐశ్వర్య ఎలా ప్రతీకారం తీర్చుకున్నారు? అమర్‌కి, అక్బర్, ఆంటొనీ వ్యక్తులకీ మధ్యనున్న సంబంధం ఏంటి? అసలు వాళ్లెవరు? అమర్, ఐశ్వర్యలు మళ్లీ ఎలా కలిశారనేది తెరపైనే చూడాలి.

ఎలా ఉందంటే: ఇదొక ప్రతీకార కథ. దానికి డిసోసియేటివ్ ఐడెంటిటీ అనే రుగ్మతని జోడించి డ్రామాని పండించే ప్రయత్నం చేశారు. ఉన్నట్టుండి తాను చూసిన వ్యక్తుల్లా మారిపోవడం, మళ్లీ అందులో నుంచి బయటికి రావడమనేదే ఈ రుగ్మత లక్షణం. ఆ సమస్యతో బాధపడుతున్న కథానాయకుడు దాన్ని అధిగమించి తను అనుకున్నది ఎలా సాధించాడనేదే ఈ చిత్రం. సినిమా ఆరంభంలోనే ఇదొక ప్రతీకార కథ అని తెలిసిపోతుంది. ఆ తర్వాత అక్బర్, ఆంటొనిల పాత్రలు వచ్చి వెళ్లే విధానమే ఆసక్తిని రేకెత్తిస్తుంది. తొలి సగభాగం సినిమా అంతా కూడా అమర్, అక్బర్, ఆంటొనిలుగా రవితేజ చేసే అల్లరి, హెూల్ ఆంధ్ర తెలంగాణ అసోసియేషన్ (వాటా) నిర్వాహకులుగా వెన్నెల కిషోర్, శ్రీనివాసరెడ్డి, గిరి, రఘుబాబు చేసే హంగామాతో సరదాగా సాగుతుంది. వాళ్లకి శిష్యుడినంటూ సత్య కూడా తోడవుతారు. శ్రీనువైట్ల తన మార్క్ వ్యంగ్యంతో సన్నివేశాల్ని తీర్చిదిద్దారు. అయితే ఆ సన్నివేశాలు అక్కడక్కడా పండాయంతే.

అసలు కథ ద్వితీయార్థంలోనే ఉంటుంది. అక్బర్, ఆంటొనీలతో పాటు, డిసోసియేటివ్ ఐడెంటిటీ డిజార్డర్‌కి సంబంధించిన వివరాలు వెల్లడి కావడంతో కథ కాస్త ఆసక్తిగా మారుతుంది. ద్వితీయార్థంలోనే బాబీగా సునీల్ రంగంలోకి దిగుతాడు. దాంతో సన్నివేశాలు సరదా సరదాగా సాగుతాయి. ఆదిత్య మేనన్‌ని చంపే సన్నివేశాలు కాస్త ఆసక్తిని రేకెత్తిస్తాయి. పతాక సన్నివేశాల్లో మాత్రం బలం లేదు. ఇదొక ప్రతీకార కథ అని ముందే తేలిపోవడంతో అంతా ప్రేక్షకుడి ఊహకు తగ్గట్టుగానే సన్నివేశాలు సాగిపోతుంటాయి. కథ నేపథ్యం కొత్తగా ఉన్నా... కథనం విషయంలో మాత్రం కొత్తదనం లేదు.

ఎవరెలా చేశారంటే: అమర్, అక్బర్, ఆంటొనిలుగా రవితేజ మూడు కోణాల్లో సాగే పాత్రలో ఆకట్టుకుంటాడు. ఇలా కనిపిస్తూ వినోదం పండించడం ఆయనకి కొట్టినపిండే. అక్బర్ పాత్రలో ఆయన చేసే సందడి వినోదాన్ని పండిస్తుంది. ఇలియానా పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. రెండు పాటల్లో అందంగా కనిపిస్తుందంతే. ప్రతినాయకులు నలుగురు ఉన్నప్పటికీ ఆ పాత్రల్లో ఏమాత్రం బలం లేదు. ఎఫ్.బి.ఐ ఆఫీసర్ అభిమన్యు సింగ్‌గా నటించిన షాయాజీషిండే.... అమర్, ఐశ్వర్యల కుటుంబానికి నమ్మిన బంటుగా కనిపిస్తారు. సునీల్, వెన్నెలకిషోర్, సత్య, రఘుబాబు, గిరి తదితర కామెడీ గ్యాంగ్ పరిధి మేరకు నవ్వించింది.

సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. సినిమా అంతా అమెరికాలోనే సాగుతుంది. తమన్ సంగీతం ఫర్వాలేదనిపిస్తుంది. క్లైమాక్స్‌కి ముందు వచ్చే పాట మాత్రమే గుర్తుండిపోయేలా ఉంది. వెంకట్ సి.దిలీప్ కెమెరా అమెరికా అందాల్ని బాగా చూపించింది. శ్రీనువైట్ల తన ఫార్ములాకి భిన్నంగా ప్రయత్నించారు. కానీ, కథ విషయంలో ఆయన చేసిన కసరత్తులు కనిపించినా.. కథనంలో బలం లేకపోవడం సినిమాకి మైనస్‌గా మారింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు అడుగడుగునా కనిపిస్తాయి.

## గ్రంథాలయం వారోత్సవాలలో బాగంగా సెమినార్



భీమునిపట్నం: భీమిలి గ్రంథాలయంలజ 51వ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా శుక్రవారం వ్యక్తి సమగ్రాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర అనె అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధి గా హాజరు అయిన హెచ్.ఎం డి అప్పలనాయుడు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యాలయం లో ముప్పయి శాతం తెలుసుకుంటే మిగతా విజ్ఞానం అంతా గ్రంథాలయాల ద్వారా తెలుసు కోవచ్చని ఆయన అన్నారు. పిఎన్ఎంవి స్కూల్ హెచ్. ఎం దొరబాబు మాట్లాడుతూ విద్యార్థులు నేడు తలవంచుకొని పుస్తకాలు చదివితే అవే భవిష్యత్ లో మనల్ని తల ఎత్తుకునేలా చేస్తాయని ఆన్నారు. సరస్వతీ దేవి కి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం సెమినార్ ను ప్రారంభించారు. ఇందులో విద్యార్థులు పాటకులు పాల్గొన్నారు.

## క్వారీలో జారి
# కార్మికుడు మృతి

రోలుగుంట: క్వారీ వద్ద కాలు జారి కార్మికుడు మృత్యువాతపడ్డాడు. కొత్తకోట సిఐ లక్ష్మణరావు తెలిపిన వివరాలు ఇలా ఉఅన్నయి. రోలుగుంట గ్రామానికి చెందిన గూనురు పెంటయ్య(56) రోలుగుంట సాయిబాబా గుడి వెనుక ఉన్న ఏర్పాటు చేసిన కన్నయ్యనాయుడు క్వారీలో దినసరి కూలీగా పని చేస్తున్నాడని ఎప్పటిలాగే శుక్రవారం ఉదయం క్వారీ పనులకు వెళ్లాడు. క్వారీలో బ్లాస్టింగ్ నిర్వహించిన అనంతరం ఏర్పడిన లూజు మెటీరియల్స్‌ను తీయడానికి పైకి ఎక్కాడని ఆ లూజు మెటీరియల్స్‌ను తీసే సమయంలో ప్రమాదవశాత్తు 50 అడుగుల ఎత్తు నుండి కాలు జారి పడిపోయి చనిపోయాడన్నారు. మృతుని భార్య సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

మృతి చెందిన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

కాగా మృతి చెందిన పెంటయ్యకు భార్య సత్యవతి, పిల్లలు ఉమ, దేవి, శ్రీను ఉన్నారు. శ్రీను రోలుగుంటలోనే కెమికల్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్నామన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



భీమునిపట్నం: స్థానిక సాగర తీరాణ కార్తిక,మాసం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భీమిలి సెంటేనియల్ లైన్స్ క్లబ్ మరియు సాగర్ వాకర్ అసోసియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమం భీమిలి పట్టణ పురోహితులు సుసరాపు మాదవ శాస్త్రి ఆద్వర్యంలో జరిగాయి ఈ కార్యక్రమం లో సుమారు యాబై జంటలు పాలుగున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకొన్నవారికి తీర్ధ ప్రసాదాలు అందజేసారు.ఈ కార్యక్రమం లో భీమిలి సెంటేనియల్ లైన్స్ క్లబ్ అద్యక్షురాలు కంటుబుక్త సునీత, సాగర్ వాకర్ అసోసియేషన్ క్లబ్ అద్యక్షులు కోటా మల్లికార్జునరావు, కోటా.పద్మ,దంపతులు. సభ్యులు బి.బాలసుబ్రహ్మణ్యం, చాగంటి సుబ్బారావు, సూర్యనారాయణ మాస్టర్,అవనాపు అప్పలనాయుడు మాస్టర్,వాయునందనరావు ,తదితరులు పాల్గొన్నారు.

## కేథరిన్ విద్యా సంస్థకుకు
# ఆస్ట్రేలియా బృందం



భీమునిపట్నం: శుక్రవారం స్థానిక ములకుద్దు విద్యా మర్గ్ లో వున్నకేథరిన్ విద్యాసంస్థకు ఆస్టేలియా కి చెందిన విక్టోరియా విశ్వవిద్యాలయం విద్యార్థులు మరియు వారి అధ్యాపకులు పది రోజులపాటు విద్యా మరియు బోధన విధానా అవగాహన మరియు శిక్షణ నిమిత్తము వచ్చారు.వీరికి కేథరిన్ విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణ తో పుష్పమాల వేసి ఆంధ్ర రాష్ట్ర పిండి వంటలతో ఆహ్వానం పలికారు. అనంతరం జరిగిన పరిచయ కార్యక్రమంలో కేథరిన్ విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శన చేశారు. సంస్థ డైరెక్టర్ డా. సుష్మ రాయి వారికి కేథరిన్ సంస్థల 37 సంవత్సరాల విశిష్టత గురించి తెలిపారు. సాధారణ ఫీజులతో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ని తలపిచే వసతులను గూర్చి వివరించారు. ఈ పది రోజులపాటు కేథరిన్ భోధనా సిబ్బంది అంతర్జాతీయా బోధనా విధానం తమ విధి విధానాల్లో అవలంబించుటకు తోప్పడమే కాకుండా ఈ ప్రాంత విద్యార్థులను పట్టణ మరియు కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా ఎదుగుటకు తోడ్పడుతుంది అన్నారు.విక్టోరియా విశ్వవిద్యాలయం ప్రతినిధి మరియు బృందం కోఆర్డినేటర్ గ్యారీ మాట్లాడుతూ ఈ రీతిగా కేథరిన్ కి రావటం ఇది రెండోసారి అని గుర్తుచేశారు. భారత దేశ సంప్రదాయాలు, ప్రకృతి అందాలు ముఖ్యంగా ఇక్కడ ఇచ్చే గౌరవ మర్యాదలు మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి అన్నారు. ఈ 10 రోజుల్లో తమ దేశంలో పాటించే విద్యా విధానాలను నేర్పించడమే కాక ఇక్కడ పాటిస్తున్న బోధనా విధానాలు తెలుసుకొనుటకు మంచి అవకాశం అన్నారు. ఇటువంటి మారుమూల ప్రాంతంలో కేథరిన్ స్కూల్ తరపున అందిస్తున్న విద్య సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. తమ విద్యార్థులు ఇక్కడ అధ్యాపకులతో కలిసి ఒక నివేదిక కూడా తయారు చేస్తామన్నారు. అంతేకాకుండా పిల్లల్లో దాగిఉన్న అనేక టాలెంట్ ను వెళ్ళికి తీసే ప్రయత్నం చేస్తామన్నారు.

## ద్వారపూడి సోలార్ పవర్ ప్రాజెక్టును పరిశీలించిన కమిషనర్

విజయనగరం : ద్వారపూడి వద్ద విజయనగరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ప్రాజెక్టును శుక్రవారం కమిషనర్ టి.వేణుగోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా సోలార్ నుండి విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి పలు సూచనలను చేశారు. అలాగే సోలార్ పేనల్స్‌ను క్రమం తప్పకుండా క్లీన్ చేయాలని సూచించారు. సోలార్ నుండి విద్యుత్ ఉత్పత్తి రోజుకు ఎంతవుతుందో క్రమం తప్పకుండా రిజిస్ట్రార్‌లో నమోదు చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## కె.జి.బి. లో కార్టూన్లు మరియు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పై అవగహన



భీమునిపట్నం: జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు లో బాగంగా స్థానిక కె.జి.బి. పాటశాలలో జిల్లా బాలల సంరక్షణ విబాగం స్రవంతి స్వచ్ఛంద సంస్థ మరియు చైల్డ్ లైన్ ఆద్వర్యం లో కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయం బాలికలకు గుడ్ టచ్ మరియు బీడ్ టచ్ అనే అంశం పై కార్టూన్లు మరియు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేశారు.బాలికలు ఇంటి వద్ద సమాజం మరియు పాటశాలలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అనే అంశాలను ప్రముఖ కార్టూనిస్ట్ బి.హరి.వివరించారు. ఈ కార్యక్రమం లో ఐ.సి.పి.అధికారిని బి,మమత మాట్లాడుతూ బాలికలు అప్రమత్తంగా మెలగాలని సూచించారు .బాల్య వివాహాలు మరియు బాలల అక్రమ రవాణ గురించి అవగాహన కలిప్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటిల్లో విజేతలకు స్రవంతి స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ బహుమతులు అందజేసారు ఈ కార్యక్రమం లో కే.జీ.బి.పాటశాల ఎస్.ఓ కె. గ్రేస్ లిల్లీ, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ దాసరి జాన్సి లక్ష్మి, పాటశాల సిబ్బంది పాలుగొన్నారు.

## అక్రమ ద్విచక్ర వాహన పార్కింగుకు టోవింగు వాహనంతో చెక్
## విజయనగరం జిల్లా ఎస్పీ జి. పాలరాజు

విజయనగరం పట్టణంలో రహదారులపై అస్తవ్యస్థతంగా పార్కింగు చేసే మోటారు సైకిళ్ళ వాహనదారులపై

చర్యలు చేపట్టనున్నట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ జి. పాలరాజు తే. 16-11-2018 ది, శుక్రవారం తెలిపారు. విజయనగరం జిల్లా పోలీసుశాఖకు రాష్ట్ర డిజిపి కార్యాలయం నుండి నూతనంగా మంజూరైన టోవింగు వాహనానికి వేదపండితుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ జి. పాలరాజు, అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, టోవింగు వాహన పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీశ్రీ జి. పాలరాజు మాట్లాడుతూ - వివిధ పనులపై విజయనగరం పట్టణంకు వచ్చే ద్విచక్ర వాహనదారులు రోడ్డుల మీదనే తమ ద్విచక్ర వాహనాలను పార్కింగు చేసి, తమ స్వంత పనులు చేసుకొనేందుకు వెళ్ళిపోతున్నారన్నారు.

ఇలా చేయడం వలన ప్రజలకు, ఇతర వాహనదారులకు తీవ్రమైన ఆటంకాలు, ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఇటువంటి వాహనాలను ట్రాఫిక్ పోలీసులు గుర్తించినప్పటికి, వాటిని అక్కడి నుండి తొలగించేందుకు ఎంతో ప్రయాస పడేవారన్నారు. ఈ ఇబ్బందులను తొలగించేందుకుగాను టోవింగు వాహనాన్ని విజయనగరం ట్రాఫిక్ పోలీసులకు అప్పగించడం జరిగిందన్నారు. ఇకపై అక్రమంగా రోడ్లు మీదనే పార్కింగు చేసే ద్విచక్ర వాహనాలను టోవింగు వాహనంతో అక్కడి నుండి తొలగించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజయనగరం ట్రాఫిక్ పోలీసులను ఆదేశించామని జిల్లా ఎస్పీ జి. పాలరాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ ఎం. శ్రీనివాసరావు, ఆర్ఐలు శ్రీహరిరావు, రామకృష్ణ, శంకరరావు, ఆర్ఎస్ఐ మురళి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వీయ రక్షణకు కరాటే క్రీడ దోహదపడుతుంది

- మెళుకువలు, నైపుణ్యతను మెరుగుపర్చుకోండి
- కరాటే క్రీడాకారులకు ఆర్థిక సహాయమందిస్తున్న డా. పీవీఆర్



ద్వారకానగర్‌: యువత ముఖ్యంగా మహిళలు తమ స్వీయ రక్షణకు సంబంధించిన కరాటే, కుంగ్‌ఫూ, బాక్సింగ్ తదితర క్రీడలు నేర్చుకోవడం ఎంతైనా ముదావహమని కళా ఆసుపత్రి అధినేత, దక్షిణ నియోజకవర్గ వైఎస్‌ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి యువతకు పిలుపునిచ్చారు.

శుక్రవారం స్థానిక కళా ఆసుపత్రి ప్రాంగణంలో ఏపీ వాడో-కే కరాటే అసోసియేషన్ అక్కయ్యపాలెంనకు చెందిన ఎం. దుర్గా భవానీ, పి. పూర్ణిమలకు ఈ నెల 23 నుండి 25 వరకు నేపాల్ రాజధాని ఖాట్మండ్‌లో జరగబోవు ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో స్థానం సంపాదించుకున్నారు. స్థానిక 15వ వార్డు వైఎస్‌ఆర్ సీపీ అధ్యక్షుడు సర్వేశ్వర రెడ్డి సూచనల మేరకు ఈ పోటీలకు హాజరౌతున్న ఇరువురు క్రీడాకారులకు డాక్టర్ పి.వి. రమణమూర్తి తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం క్రీడాకారులనుద్దేశించి డాక్టర్ పీవీఆర్ మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించాలని, ముఖ్యంగా మహిళలు చదవుతో పాటు క్రీడలలో చక్కగా పేరుపొంది అటు తల్లిదండ్రులకు, ఇటు దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని పేర్కొన్నారు. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు, స్వీయరక్షణకు కరాటే, జూడో, కుంగ్‌ఫూ, కబడ్డీలాంటి ఆటలలో పాల్గొని దేహదారుఢ్యంతోపాటు ఆత్మజ్ఞాన చైతన్యాన్ని కూడా పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంకా శ్రీనివాస్, ఈతలపాక శ్యాంప్రసాద్, కోచ్ కిషోర్, ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# నిత్యం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు.. క్రీడలు ఆటవిడుపు

- రాష్ట్రస్థాయి అక్రిడిటెడ్ జర్నలిస్టులు క్రికెట్ పోటీలు ప్రారంభం
- తొలిరోజు చిత్తూరు, గుంటూరు, పశ్చిమగోదావరి జట్లు శుభారంభం



అమరావతిః నిత్యం పని ఒత్తిడిలో బిజీ బిజీగా గడిపే జర్నలిస్టులకు ఆటలు ఆటవిడుపునిస్తాయని రాష్ట్ర మంత్రులు దేవినేని ఉమామహేశ్వరావు, కాలువ శ్రీనివాసులు అన్నారు. విజయవాడ జర్నలిస్టు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ లీగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూలపాడులోని ఎసిఎ అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్ నందు "అమరావతి కప్ - 2018" పేరుతో రాష్ట్రస్థాయి అక్రిడిటెడ్ జర్నలిస్ట్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం మంత్రులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో జర్నలిస్టులు ఎంతో ఒత్తిడికి గురువుతున్నారని, ఒత్తిడిని తట్టుకోవాలంటే తప్పనసరిగా ఆటలు కావాలని అన్నారు.

క్రికెట్ క్రీడ వారిలో ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు, ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. అమరావతి పరిధిలోని జర్నలిస్టులు ఒక అసోసియేషన్‌గా ఏర్పడి రాష్ట్ర వ్యాపితంగా జర్నలిస్టులకు ఆటల, పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఇవే కాకుండా భవిష్యత్తులో జర్నలిస్టులు ఎటువంటి కార్యక్రమం నిర్వహించినా వారికి ప్రభుత్వ పరంగా తగిన ప్రోత్సాహం అందిస్తామని హామి ఇచ్చారు.

ప్రత్యేక అతిధిగా పాల్గొన్న బిసిసిఐ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎం.ఎస్.కె. ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల క్రీడా పోటీలకు ఎసిఎ స్టేడియం ఆతిత్యం ఇవ్వడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో వారి క్రీడా పోటీలకు మరింత సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు యువత నాయకులు దేవినేని అవినాష్, శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్ బుద్దా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఈ టోర్నమెంట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 14 జట్లు పాల్గొనగా "అనంతపురం - చిత్తూరు జట్ల" మధ్య జరిగిన తొలి మ్యాచ్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బండారు హనుమంతరావు క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు.

చిత్తూరు జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లలో 182 పరుగులుచేయగా, 183 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన అనంతపురం జట్టు లక్ష్యాన్ని చేధించలేక ఓటమి పాలైంది.

"గుంటూరు - కర్నూలు" మధ్య జరిగిన రెండోవ మ్యాచ్‌లో టాస్ ఎంచుకొని బ్యాటింగ్ ఎంచుకున్న కర్నూలు జట్టు 12.2 ఓవర్లకు 89 పరగులు చేసి ఆల్‌అవుట్ అయ్యింది. 90 పరగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుంటూరు జట్టు 7.4 ఓవర్లలోనే టార్గెట్‌ను అవలీలగా విజయం సాధించింది. "అమరావతి - పశ్చిమ గోదావరి" జట్ల మధ్య జరిగిన మూడోవ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పశ్చిమ గోదావరి జట్టు 18 ఓవర్లలో 242 భారీ స్కోరు చేసింది.

ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ రవిరాజు అద్భు తమైన సెంచరీ తో (102) రాణిం చాడు.

243 పరుగుల భారీ లక్ష్య చేధన తో బరిలోకి దిగిన అమరావతి జట్టు లక్ష్యాన్ని చేధిం చలేక ఓటమి పాలైంది .

# నవ్యాంధ్ర నిర్మాణం టీడీపీతోనే సాధ్యం

### బాబు ఆశయ సాధనకు కృషిచేస్తా

### సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన మాజీ కార్పొరేటర్ కంపా హనోక్



విశాఖ సిటీః భావితరాల భవిష్యత్, నవ్యాంధ్ర నిర్మాణం టీడీపీతోనే సాధ్యమౌతుందని గ్రేటర్ విశాఖ మాజీ కార్పొరేటర్, వైఎస్సార్ సీపీ మాజీ సీనియర్ నాయకుడు కంపా హనోక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉండవిల్లిలో ముఖ్య మంత్రి నివాసం వద్ద ప్రజావేదికపై విశాఖపట్నంకు చేందిన మాజీ కార్పొరేటర్, వైఎస్సార్ సీపీ సి ఈ సి సభ్యుడు కంపా హనోక్ సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. కంపా హనోక్ విశాఖ మహానగర కార్పొరేటర్‌గా ఎన్నికైన నాటి నుండి కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ మహానేత రాజశేఖర రెడ్డి మరణానంతరం ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ నగర, రాష్ట్ర స్థాయిలో తమ సేవలను అందజేశారు. అయితే, ఇటీవల కాలంలో వైఎస్సార్ సీపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలకు విసుగు చెంది తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితుడనై పార్టీలో చేరినట్లు హనోక్ తెలిపారు.

రాజకీయాలలో నాలుగు దశాబ్దాల అనుభవం కలిగిన సీనియర్ నేత, స్వర్ణాంధ్ర నిర్మాత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో బాబు ఆశయ సాధనకు కృషి చేస్తానని తెలియజేశారు. పార్టీలో ఉన్న అన్ని అనుబంధ సంఘాల నాయకులతో సమన్వయం చేసుకుని తనకు అప్పగించిన పార్టీ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిమిడి కళా వెంకటరావు, రాష్ట్ర మంత్రులు అయ్యన్న పాత్రుడు , కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు గణబాబు, పల్లా శ్రీనివాసు , మాజీ మంత్రి కోండ్రు మురళీ, చోడే పట్టాభి, తదితరులు పాల్గొన్నారు .

# డిసెంబరు 19న అప్పన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశి

- ఉత్తర ద్వారం గుండా దర్శనమివ్వనున్న అప్పన్నస్వామి
- ఏర్పాట్లపై ఈఓ కె.రామచంద్రమోహన్ సమీక్ష



సింహాచలంః శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో డిసెంబరు 19 బుధవారంన ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి )పురస్కరించుకొని అప్పన్న ఉత్తర రాజగోపురం వద్ద భక్తులకు స్వామి వారు దర్శనమివ్వనున్నారని సింహాచలం దేవస్థానం ఈఓ కే .రామ చంద్రమోహన్ తెలియజేశారు. ముక్కోటి ఏకాదశి దీపోత్సవము కార్యక్రమ ఏర్పాట్లపై స్వామివారి కల్యాణ మండపం నందు దేవస్థానం వైదికులు అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ రామచంద్రమోహన్ మాట్లాడుతూ తెల్లవారు జాము నుండి ఉదయం గం.11.30ని.ల వరకు స్వామి వారి దర్శనము భక్తులకు లభించనుందని, అదేరోజు తెల్లవారుజాము 3 గంటలకు మెట్లమార్గం నందు దీపోత్సవము ప్రారంభించబడునని తెలిపారు. కనుక భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులుకాగలరని దేవస్థానం అధికారులు కోరారు. ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొన్న స్వామి వారి భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించనున్నట్లు ఈఓ తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో దేవస్థాన ఏ ఈ ఓ లు, సూపరిం టెండెంట్‌లు, ఇతర సిబ్బందితో సమీక్ష నిర్వహించి పలు సహాలు సూచనలు ఈఓ తెలిపారు.

## లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి: దేశీయ మార్కెట్లు ఈరోజు లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలతో పాటు డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ బలపడడం సూచీలకు కలిసొచ్చింది. ఐటీ, ఫార్మా, మౌలిక, విద్యుత్ రంగాల షేర్లు లాభపడడంతో మార్కెట్లు లాభాల బాటపట్టాయి. లోహ రంగ షేర్లు మాత్రం ఒత్తిడికి గురయ్యాయి. ఆరంభంలో సెన్సెక్స్ 138 పాయింట్ల లాభంతో ప్రారంభం కాగా, నిఫ్టీ 10,650 పాయింట్ల పైన ట్రేడింగ్ ప్రారంభించింది. చివరకు సెన్సెక్స్ 196.62 పాయింట్ల లాభపడి 35457.16పాయింట్ల వద్ద ముగిసింది.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# వేణుమాధవ్ నామినేషన్ పత్రాల తిరస్కరణ



కోదాడ: సూర్యాపేట జిల్లాలోని కోదాడ అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేసేందుకు వెళ్లిన సినీ హాస్యనటుడు వేణుమాధవ్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయకుండానే వెనుదిరగాల్సి వచ్చింది. శుక్రవారం కోదాడ తహసీల్దారు కార్యాలయంలో నామినేషన్ వేసేందుకు వచ్చిన ఆయన నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించగా.. అవి సరిగాలేకపోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. దీంతో ఆయన తిరిగి వెనక్కి వెళ్లిపోయారు. పూర్తిస్థాయిలో పత్రాలను సేకరించుకున్న తర్వాత శని లేదా ఆదివారాల్లో మళ్లీ తాను నామినేషన్ దాఖలు చేస్తానని ఈ సందర్భంగా వేణుమాధవ్ తెలిపారు. కోదాడ తన స్వస్థలం కావడంతో వేణుమాధవ్ అక్కడినుంచే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.



హైదరాబాదు నుండి విశాఖ విమానాశ్రయం చేరుకున్న ఏపీ ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇక్కడ నుండి నేరుగా రోడ్డు మార్గాన బయలుదేరి విజయనగరం జిల్లా పార్వతీపురంలో రాత్రి బస చేసి రేపు 299 వ రోజు, ప్రజా సంకల్ప యాత్ర పార్వతీ పురం నియోజకవర్గం. పార్వతీపురం మండలం. నర్సిపురం. వసుంధర నగర్. కృష్ణా కాలనీ. పార్వతీపురం ఓల్డ్ బస్టాండ్ వరకు పాదయాత్ర సాగనుంది.

# ఈసీపై రాజకీయ ఒత్తిళ్లు లేవు

### 1950నుంచే గులాబీరంగు బ్యాలెట్ పేపర్లు ఉన్నాయి

### తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రజత్‌కుమార్



హైదరాబాద్ : 1950 నుంచే అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ రంగు బ్యాలెట్ పేపర్ల వినియోగం ఉందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రజత్‌కుమార్ తెలిపారు. తెలంగాణలో ఎన్నికలు చట్టబద్ధంగా నిర్వహిస్తామని ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఎన్నికల్లో గులాబీ రంగు బ్యాలెట్ పేపర్ల ప్రభావం ఉండదని.. ఎవరికి ఓటు వేయాలో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. వీవీప్యాట్‌లపై అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. వీవీప్యాట్‌ల ప్రింట్‌ను 7 సెకన్లపాట్లు చూసేందుకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో నగదు పంపిణీని నియంత్రిస్తున్నామని.. ఇప్పటి వరకూ చేపట్టిన తనిఖీల్లో రూ.85 కోట్ల వరకూ సీజ్ చేసినట్లు వెల్లడించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ డబ్బు పట్టుబడిందని వివరించారు. ఎన్నికల్లో నగదు ఎంత మంది ఇచ్చినా.. ఓటరు మాత్రం ఆలోచించే ఓటు వేస్తున్నారన్నారు. ఈసీపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని రజత్‌కుమార్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో అవినీతికి.. ఆదాయానికి సంబంధం ఉంటుందని ఆయన్ పేర్కొన్నారు. ఎవరైనా తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే.. వారిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని తెలిపారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకూ 12 మంది నాయకులకు నోటీసులు ఇచ్చామన్నారు. హైదరాబాద్‌లో 60 శాతానికి పైగా పోలింగ్ జరిగేలా కృషి చేస్తామని చెప్పారు. ఓటుకు నోటు కేసుతో ఈసీకి సంబంధం లేదని.. అది ఎన్నికల సమయంలో జరగలేదన్నారు. తెలంగాణలో ఎన్ఆర్ఐ ఓటర్లు తక్కువ మంది ఉన్నారని రజత్‌కుమార్ చెప్పారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com